RNI TEL TEL 2024/89323.

# జన సంఘర్షణ

మా లక్ష్యం సామాన్యుని పక్షం

తెలుగు దినపత్రిక

| నిజామాబాద్ | సంపుటి : 03 | సంచిక : 66 | మార్చి 26 గురువారం 2026 | ఎడిటర్ : రాచమల్లు మాధవి | పేజీలు 08 | వెల : రూ. 6.00 |
|---|---|---|---|---|---|---|
| Nizamabad | Vol: 03 | Vol: 66 | March 26 Thursday 2026 | Editor : rachamallu madhavi | Pages 08 | Cost: Rs 6.00 |


ఇక సెలవు...
జీవన్‌రెడ్డి
కాంగ్రెస్‌కు
రాజీనామా

2

# భారత్ ఇంధన భద్రత పటిష్టం

## అఖిలపక్ష సమావేశంలో కేంద్రం భరోసా



న్యూఢిల్లీ జనసంఘర్షణ
పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ వాతావరణం నేపథ్యంలో దేశీయ ఇంధన లభ్యతపై నెలకొన్న ఆందోళనలను కేంద్ర ప్రభుత్వం పటాపంచలు చేసింది. భారత్ ఇంధన భద్రత అత్యంత స్థిరంగా ఉందని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని బుధవారం జరిగిన అఖిలపక్ష సమావేశంలో ప్రభుత్వం స్పష్టం చేసింది. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన ఈ భేటీలో కేంద్ర మంత్రులు అమిత్ షా, నిర్మలా సీతారామన్, హర్దీప్ సింగ్ పూరితో పాటు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఇరాన్-ఇజ్రాయెల్ ఉద్రిక్తతల ప్రభావం భారత్‌పై పడకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నట్లు ప్రభుత్వం వివరించింది. ముందస్తు బుకింగ్‌ల ద్వారా ఇంధన నిల్వలను సమకూర్చుకున్నామని, రాబోయే నాలుగైదు రోజుల్లో మరిన్ని చమురు నౌకలు భారత తీరానికి చేరుకుంటాయని విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రి సమావేశంలో వెల్లడించారు. ముఖ్యంగా హోర్ముజ్ జలసంధి గుండా సాగే రవాణాపై విపక్షాలు వ్యక్తం చేసిన సందేహాలకు సమాధానమిస్తూ.. అంతర్జాతీయ దేశాలతో సంప్రదింపులు జరుపుతున్నామని, సరఫరా

➢ మిగతా 2వ పేజిలో..

# రాష్ట్రంలో ఇంధన నిల్వలు సమృద్ధి

వదంతులు నమ్మవద్దు - డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



హైదరాబాద్ జనసంఘర్షణ:
తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ మరియు గ్యాస్ నిల్వలు పుష్కలంగా ఉన్నాయని, ప్రజలు ఎలాంటి ఆందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని శాసనమండలి సమావేశపు హాలులో పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు మరియు ఇతర ఉన్నతాధికారులతో కలిసి ఆయన ఇంధన సరఫరాపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. సోషల్ మీడియాలో వచ్చే అపోహలను, వదంతులను నమ్మవద్దని వినియోగదారులకు సూచించారు. అవసరానికి మించి

➢ మిగతా 2వ పేజిలో..

# పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు

- అసంపూర్తి పనులపై మంత్రి పొంగులేటి కీలక ప్రకటన



హైదరాబాద్ జనసంఘర్షణ:
రాష్ట్రంలోని అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను అందిస్తామని, గత ప్రభుత్వం వదిలేసిన అసంపూర్తి గృహనిర్మాణ పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అసెంబ్లీలో స్పష్టం చేశారు. గురువారం శాసనసభలో గృహనిర్మాణంపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ హయాంలో వైఎస్ రాజశేఖర రెడ్డి నేతృత్వంలో 21 లక్షల ఇళ్లు నిర్మించిన విషయాన్ని గుర్తు చేశారు.

అసంపూర్తి ఇళ్లపై ప్రత్యేక దృష్టి
గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం హైదరాబాద్‌లో లక్ష ఇళ్లకు అనుమతులు ఇచ్చినప్పటికీ, క్షేత్రస్థాయిలో అనేక పనులు పెండింగ్‌లో ఉన్నాయని మంత్రి వెల్లడించారు. సుమారు 70 వేల ఇళ్లలో చిన్నపాటి పనులు, మరో 26 వేల ఇళ్లు అసంపూర్తిగా ఉన్నాయని, వాటన్నింటినీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేస్తోందని చెప్పారు. గతంలో కేటాయించిన

➢ మిగతా 2వ పేజిలో..

# రష్యా నుండి భారీగా చమురు కొనుగోళ్లు..




న్యూఢిల్లీ జనసంఘర్షణ:
పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ వాతావరణం నేపథ్యంలో దేశంలో ఇంధన కొరత ఏర్పడుతుందనే ఆందోళనలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా పటాపంచలు చేశాయి. దేశంలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, ధరల్లో ఎలాంటి మార్పులు ఉండబోవని స్పష్టం చేశాయి. రష్యా నుండి భారీగా ముడి చమురు దిగుమతి అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు పెరుగుతున్నప్పటికీ, భారత్ తన ఇంధన భద్రతను కాపాడుకునేందుకు ప్రత్యామ్నాయ మార్గాలను వేగవంతం చేసింది. ఇందులో భాగంగా రష్యా నుండి సుమారు 60 మిలియన్ బ్యారెళ్ల ముడి చమురును భారత

➢ మిగతా 2వ పేజిలో..

# సిరిసిల్ల నేతన్నలను ఆదుకోండి

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు కేటీఆర్ విన్నపం



హైదరాబాద్ జనసంఘర్షణ:
సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ ఎదుర్కొంటున్న తీవ్ర విద్యుత్ సంక్షోభం నుంచి నేతన్నలను కాపాడాలని మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు అసెంబ్లీలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మరియు మంత్రి తుమ్మల నాగేశ్వరరావులను కలిసి ఆయన వినతిపత్రం అందజేశారు. సిరిసిల్లలోని పవర్‌లూమ్ యూనిట్లపై ఉన్న విద్యుత్ బకాయిలు, భారీగా పేరుకుపోయిన సర్ఛార్జీలను మానవీయ కోణంలో మాఫీ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ వెంట ఎమ్మెల్సీ ఎల్. రమణ కూడా ఉన్నారు. రాష్ట్ర వస్త్ర పరిశ్రమకు గుండెకాయ వంటి సిరిసిల్లలో గతంలో నేతన్నలు ఆకలి కేకలతో ఆత్మహత్యలకు పాల్పడిన చేదు జ్ఞాపకాలను కేటీఆర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. గత ప్రభుత్వ

➢ మిగతా 2వ పేజిలో..

# నాలుగేళ్ల చిన్నారిపై అత్యాచారం కేసులో పోలీసుల నిర్లక్ష్యంపై సుప్రీంకోర్టు నిప్పులు

న్యూఢిల్లీ జనసంఘర్షణ:
నాలుగేళ్ల పసిప్రాయపు బాలికపై జరిగిన అత్యాచారం కేసులో గురుగ్రామ్ పోలీసులు వ్యవహరించిన తీరుపై భారత సర్వోన్నత న్యాయస్థానం తీవ్రస్థాయిలో మండిపడింది. బాధితురాలి పట్ల, ఆమె తల్లిదండ్రుల పట్ల అధికారులు ప్రవర్తించిన విధానం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ కేసు విచారణ సందర్భంగా భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జరుమాల్యా బాగ్చీలతో కూడిన ధర్మాసనం పోలీసుల వైఖరిని తీవ్రంగా తప్పుబట్టింది. "పోలీసులు బాధితురాలి ఇంటికి ఎందుకు వెళ్లలేరు? వాళ్లేమైనా రాజులా?" అని ధర్మాసనం ఘాటుగా

➢ మిగతా 2వ పేజిలో..



## భారత్ ఇంధన భద్రత పటిష్టం

**మొదటిపేజీ తరువాయి..** ఎలాంటి అంతరాయం ఉండబోదని హామీ ఇచ్చారు. సుమారు గంటా 45 నిమిషాల పాటు సాగిన ఈ సమావేశంలో దేశ ప్రయోజనాల దృష్ట్యా ప్రభుత్వానికి పూర్తి మద్దతు ఇస్తామని ప్రతిపక్ష పార్టీలు ప్రకటించాయి. ప్రస్తుత సంక్షోభ సమయంలో ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలకు సమష్టిగా అండగా ఉంటామని కాంగ్రెస్, ఎస్పీ, డీఎంకే, ఆప్ వంటి పార్టీల నేతలు భరోసా ఇచ్చారు. ప్రజా ప్రయోజనాలే పరమావధిగా విపక్షాల అభిప్రాయాలను ఎప్పటికప్పుడు పరిగణనలోకి తీసుకుంటామని రాజ్‌నాథ్ సింగ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

పుకార్లను నమ్మవద్దు.. నిల్వలు పుష్కలం

దేశంలో పెట్రోల్, డీజిల్, ఎల్‌పీజీ కొరత లేదని, ధరల పెంపు ఆలోచన కూడా లేదని పెట్రోలియం శాఖ స్పష్టం చేసింది. పశ్చిమాసియా పరిణామాలను సాకుగా చూపుతూ బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపుతున్నామని, ఇప్పటికే వేల సంఖ్యలో దాడులు నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. దేశీయ రిఫైనరీలు గరిష్ట సామర్థ్యంతో పనిచేస్తున్నందున, ఇంధనం కోసం బంకుల వద్ద క్యూలు కట్టాల్సిన అవసరం లేదని, వదంతులను నమ్మవద్దని ప్రభుత్వం మరోసారి దేశ ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

# రాష్ట్రంలో ఇంధన నిల్వలు సమృద్ధి

**మొదటిపేజీ తరువాయి..** ఇంధనాన్ని కొనుగోలు చేసి నిల్వ చేసుకోవద్దని, ప్రతి వాహనదారునికి పెట్రోల్ అందుబాటులో ఉంటుందని భరోసా ఇచ్చారు. పెట్రోల్ బంకుల వద్ద ప్రజల్లో నమ్మకాన్ని కలిగించేలా అధికారులు నిరంతరం సమాచారాన్ని అందించాలని, బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలో రాబోయే రెండు నెలలకు సరిపడా పెట్రోల్, డీజిల్ నిల్వలు ఉన్నాయని వెల్లడించారు. ప్రభుత్వం సరఫరా వ్యవస్థను నిశితంగా పర్యవేక్షిస్తోందని, ప్రజలు భయాందోళనతో డ్రమ్ములు లేదా కంటైనర్లలో ఇంధనాన్ని నిల్వ చేయడం ప్రమాదకరమని హెచ్చరించారు. ఇలాంటి అక్రమ నిల్వలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. పౌర సరఫరాల శాఖ పరిస్థితిని నిరంతరం గమనిస్తోందని, సరఫరాలో ఎలాంటి అంతరాయం లేదని ఆయన పేర్కొన్నారు.

సివిల్ సప్లై కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఇంధన డిమాండ్ సుమారు 25 శాతం పెరిగినప్పటికీ, ప్రతిరోజూ 1200 ట్యాంకర్ల ద్వారా సరఫరాను క్రమబద్ధీకరిస్తున్నామని తెలిపారు. పెట్రోల్ బంకులకు ఎలాంటి క్రెడిట్ సమస్యలు లేవని, నిబంధనలకు విరుద్ధంగా బంకులను మూసివేసే యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇతర రాష్ట్రాల్లోని ప్రధాన నగరాల్లో కూడా ఇలాంటి పరిస్థితులే ఉన్నాయని, అయితే తెలంగాణలో సరఫరా వ్యవస్థ అత్యంత సజావుగా సాగుతోందని ఆయన వివరించారు. ఈ సమీక్షా సమావేశంలో పోలీస్ కమిషనర్లు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులు మరియు పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రష్యా నుండి భారీగా చమురు కొనుగోళ్లు..

**మొదటిపేజీ తరువాయి..** రిఫైనరీలు కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. హోర్ముజ్ జలసంధి గుండా సరఫరాకు ఆటంకాలు ఏర్పడిన నేపథ్యంలో, అమెరికా ఆంక్షల సడలింపును వినియోగించుకుంటూ రష్యా నుండి గత నెలతో పోలిస్తే రెట్టింపు స్థాయిలో చమురును సేకరించడం గమనార్హం. ఇది దేశీయ అవసరాలకు పెద్ద ఊరటనివ్వనుంది.

## డీలిమిటేషన్‌తో నగరంలో సీట్లు పెరుగుతాయి

**అది బిఆర్ఎస్‌కు లాభిస్తుందన్న సుధీర్ రెడ్డి**

**హైదరాబాద్, :** డీలిమిటేషన్ జరిగితే గ్రేటర్ హైదరాబాద్‌లో అసెంబ్లీ సీట్ల సంఖ్య పెరిగే అవకాశముందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పేర్కొన్నారు. ఇది తమకు లాభిస్తుందని అన్నారు. నగరంలో బిఆర్ఎస్ బలంగా ఉండడం వల్ల రానున్న ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధిస్తామని అన్నారు. మీడియాతో చిట్‌చాట్‌లో భాగంగా పలు రాజకీయ అంశాలపై తన అభిప్రాయాలను వెల్లడించారు. టీడీపీ పార్టీ కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఏర్పడినప్పటికీ, ప్రస్తుతం అదే కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకోవడం రాజకీయాల్లో సాధారణమైందని సుధీర్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ ఇతర పార్టీలతో పొత్తు పెట్టుకుంటే తప్పేమిటని ప్రశ్నించారు. అలాగే, సర్ నిర్వహించడం మంచిదేనని ఆయన అభిప్రాయపడ్డారు. ఓటర్ల జాబితాను సమగ్రంగా నవీకరించడం అవసరమని చెప్పారు. హైదరాబాద్ నగరంలో ఓటింగ్ శాతం తగ్గిపోవడంపై కూడా ఆయన స్పందించారు. ఐదేళ్ల పాటు నగరంలో నివసించే ఓటర్లు, ఓటింగ్ రోజు తమ స్వగ్రామాలకు వెళ్లడం వల్ల గ్రేటర్‌లో పోలింగ్ శాతం తగ్గుతోందని ఆయన తెలిపారు.

## కవిత పార్టీకి ముహూర్తం ఖరారు

**27న శ్రీరామనవమి రోజు పార్టీ పేరు ప్రకటన**

**హైదరాబాద్, మార్చి25 :** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కొత్త పార్టీ ఏర్పాటుపై కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈనెల 27న శ్రీరామనవమి రోజు పార్టీకి సంబంధించిన అధికారిక ప్రకటన చేసే అవకాశముందని సమాచారం. శ్రీరామనవమి రోజు ఉదయం 8 గంటలకు కొత్త పార్టీ ఏర్పాటు తేదీని ప్రకటించే అవకాశం ఉందని తెలంగాణ జాగృతి వర్గాలు చెబుతున్నాయి. ఈ సందర్భంగా పార్టీకి సంబంధించిన ముఖ్య అంశాలు వెల్లడించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## నాలుగేళ్ల చిన్నారిపై అత్యాచారం కేసులో పోలీసుల నిర్లక్ష్యంపై సుప్రీంకోర్టు నిప్పులు

**మొదటిపేజీ తరువాయి..** ప్రశ్నించింది. చిన్నారిని పదేపదే పిలిపించి ప్రశ్నించడం, క్రాస్ ఎగ్జామినేషన్ పేరుతో వేధించడం ఆ బాలికను మరింత మానసిక వేదనకు గురిచేయడమే కాకుండా అగౌరవపరిచినట్లు అవుతుందని కోర్టు అభిప్రాయపడింది.

ఈ కేసులో హర్యానా ప్రభుత్వం అనుసరించిన విధానంపై కూడా కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. నిందితుడి సమక్షంలోనే చిన్నారిని మేజిస్ట్రేట్ ఎలా ప్రశ్నిస్తారని, దీనిపై పోలీసులు మరియు జిల్లా న్యాయవ్యవస్థ వివరణ ఇవ్వాలని కోరింది. ముఖ్యంగా పోక్సో చట్టంలోని కఠినమైన సెక్షన్ 6 కింద నమోదు చేయాల్సిన కేసును, తక్కువ శిక్ష పడే సెక్షన్ 10 కిందకు ఎందుకు మార్చారని ధర్మాసనం నిలదీసింది. నేర తీవ్రతను తగ్గించేందుకే ఉన్నతాధికారులు ప్రయత్నిస్తున్నారా అని అనుమానం వ్యక్తం చేస్తూ, అసమర్థమైన విషయాలను సమర్థించవద్దని హెచ్చరించింది. అత్యాచారం అంటే కేవలం శారీరక చొరబాటు మాత్రమే కాదని, దీనిపై పోలీసులకు కనీస అవగాహన లేకపోవడం ఆవేదన కలిగిస్తోందని జస్టిస్ బాగ్చీ వ్యాఖ్యానించారు.

చట్టం పట్ల గౌరవం లేని అధికారులను వెంటనే బదిలీ చేయాలని కోర్టు సూచించింది. బాధితురాలి ఫిర్యాదుపై 15 రోజుల పాటు ఎలాంటి చర్యలు తీసుకోకుండా, సుప్రీంకోర్టు ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకున్నాకే అరెస్టులు ప్రారంభించడం పోలీసుల బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని ధర్మాసనం పేర్కొంది. అఫిడవిట్‌లో బాధితురాలి పేరును పదేపదే ప్రస్తావించడం చట్టవిరుద్ధమని, ఇది పోలీసుల నిర్లక్ష్యానికి పరాకాష్ట అని మండిపడింది. బాలల సంక్షేమ కమిటీ (జఔజ) సభ్యుల అర్హతలను కూడా ప్రశ్నించిన కోర్టు, ఈ కేసులో బాధ్యులైన పోలీసులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. నిందితులకు అనుకూలంగా వ్యవహరిస్తూ, బాధితులకు అన్యాయం చేసేలా సాగుతున్న ఈ దర్యాప్తు విధానం సున్నితత్వం లేని అధికార యంత్రాంగానికి అద్దం పడుతోందని ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది.

## పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు

**మొదటిపేజీ తరువాయి..** ఇళ్లలో 12 వేల మంది లబ్ధిదారులు ఇంకా స్వాధీనం చేసుకోలేదని, నోటీసులు ఇచ్చిన తర్వాత కూడా స్పందించని పక్షంలో ఆ ఇళ్లను కొత్తగా అర్హులైన పేదలకు కేటాయిస్తామని ఆయన హామీ ఇచ్చారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లపై త్వరలోనే అన్ని పార్టీల ప్రజాప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తామని తెలిపారు.

సభలో అధికార, ప్రతిపక్షాల మధ్య వాడివేడి చర్చ

ఈ చర్చ సందర్భంగా అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య మాటల యుద్ధం సాగింది.

బీఆర్ఎస్ విమర్శలు: ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో పార్టీలతో సంబంధం లేకుండా ఇళ్లు ఇచ్చామని, ఇప్పుడు ఇందిరమ్మ కమిటీల ద్వారా ఇష్టానుసారంగా కేటాయింపులు జరుగుతున్నాయని మండిపడ్డారు. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి బడ్జెట్ కేటాయింపులపై స్పందిస్తూ.. కేటాయించిన రూ. 5 వేల కోట్లు అసంపూర్తి ఇళ్లకే సరిపోవని, కొత్త ఇళ్లకు నిధులు ఎక్కడి నుండి తెస్తారని ప్రశ్నించారు.

డిప్యూటీ సీఎం కౌంటర్: పల్లా రాజేశ్వర్ రెడ్డి వ్యాఖ్యలపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తీవ్రంగా స్పందించారు. ప్రతిపక్షం సభను తప్పుదోవ పట్టిస్తోందని, బడ్జెట్ ప్రతిని చించి పేదలను అవమానించారని మండిపడ్డారు.

సభ్యుల సూచనలు: ఎమ్మెల్యే వెంకటరమణా రెడ్డి మాట్లాడుతూ.. పూర్తయిన ఇళ్లలో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పేదలకు వెంటనే కేటాయించాలని కోరారు. ఎమ్మెల్యే దానం నాగేందర్ ఖైరతాబాద్ వంటి ప్రాంతాల్లో పెండింగ్‌లో ఉన్న ఇళ్లను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. చివరగా, 99 రోజుల ప్రణాళికలో భాగంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీని వేగవంతం చేస్తామని, ఎంత ఖర్చయినా సరే పేదల సొంతింటి కల నెరవేరుస్తామని మంత్రి పొంగులేటి పునరుద్ఘాటించారు.

## సిరిసిల్ల నేతన్నలను ఆదుకోండి

**మొదటిపేజీ తరువాయి..** వల్ల వేలాది కుటుంబాల జీవనోపాధి ప్రమాదంలో పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. 2016 నుంచి 2024 వరకు సుమారు 127 ఎస్ఎస్ఐ యూనిట్లపై అధికారులు రూ. 19 కోట్ల బ్యాక్ బిల్లింగ్ భారం మోపారని, అది వడ్డీలు, సర్ఛార్జీలతో కలిపి ఇప్పుడు రూ. 38 కోట్లకు చేరిందని ఆయన వివరించారు. ఈ భారీ బకాయిలు చెల్లించలేక అనేక యూనిట్లు మూతపడటమే కాకుండా, ఆర్థిక ఇబ్బందులతో ఇటీవల 13 మంది కార్మికులు ఆత్మహత్యలు చేసుకోవడం అత్యంత బాధాకరమని కేటీఆర్ పేర్కొన్నారు. నేతన్నలు మళ్లీ ఆత్మహత్యల బాట పట్టకుండా ఉండాలంటే ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని కోరారు. పాత బకాయిలతో సంబంధం లేకుండా పరిశ్రమకు నిరంతరాయంగా విద్యుత్ సబ్సిడీ అందేలా చూడాలని, బకాయిలను పూర్తిగా రద్దు చేసి కార్మికులకు ఆర్థిక వెసులుబాటు కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సిరిసిల్ల నేతన్నల సమస్య వేలాది కుటుంబాల మనుగడకు సంబంధించినదని, ప్రభుత్వం సానుకూలంగా స్పందించి త్వరితగతిన పరిష్కరిస్తుందని ఆశిస్తున్నట్లు కేటీఆర్ తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీకి జీవన్ రెడ్డి గుడ్‌బై

- **నాలుగు పేజీల రాజీనామా లేఖ విడుదల**
- **పదేళ్లుగా అవమానాలు భరించాక కూడా...పట్టించుకోరా**
- **కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందన్న భావనే లేదు**
- **ఇక రేవంత్ రెడ్డిపైనే తన పోరాటం అన్న జీవన్ రెడ్డి**

**జగిత్యాల, మార్చి25 :** కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయడానికే మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నిర్ణయించుకున్నట్లుగా తెలుస్తోంది. ఆయన తన నిర్ణయాన్ని మార్చుకోవడానికి సిద్ధంగా లేరు. ఈ క్రమంలో రాజీనామాపై మరోసారి స్పందించారు. రాజీనామా చేయడానికి గల కారణాలను వివరించారు. కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ విధానాలకు విరుద్ధంగా తెలంగాణ కాంగ్రెస్ నడుస్తోందని జీవన్ రెడ్డి ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్న సంతోషం లేకుండా చేశారని మండిపడ్డారు. 20 నెలలుగా పార్టీలో మానసిక వేదనకు గురైనట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ క్రమంలో మాజీ మంత్రి జీవన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. నాలుగు పేజీల రాజీనామా లేఖను కార్యకర్తల సమావేశంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. రేవంత్‌రెడ్డి మీద పోరాటం చేస్తానంటూ శపథం చేశారు. తనను నమ్ముకున్న అనుచరులకి పదవులు రాకపోతే పార్టీలో కొనసాగడం అవసరమా అని ప్రశ్నించారు. ప్రభుత్వ న్యాయవాదుల నియామకంలోనూ తాను న్యాయవాదిని అయినా పట్టించు కోలేదన్నారు. గత పదేళ్లలో కాంగ్రెస్ కార్యకర్తలని హింసించి కొట్టించినవారిని గద్దెనెక్కిస్తే ఎలా? అని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం మాది అన్న ఫీలింగ్ మావారికి లేదని.. గాంధీభవన్‌లో ఫిరాయింపుల ఎమ్మెల్యే ఉంటే సమావేశంలో ఎలా పాల్గొంటారన్నారు. రాహుల్ గాంధీ ఫాంచ్ న్యాయ్ అని రాజ్యంగం పట్టుకొని తిరుగుతే ఇక్కడ రాజ్యాంగాన్ని అవమాన పరుస్తున్నారన్నారు. ఈ వయస్సులో నేను పార్టీ మారి ఎం

చేస్తాను. కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల్లో తలదూర్చితే నేను ఎలా భరిస్తాను. నేను ఇరవై మాసాలు ఓపిక పట్టాను. కాంగ్రెస్ పార్టీలో నన్ను అడుక్కునే స్థాయికి పట్టుకొచ్చారు. మీనాక్షి నటరాజన్ ఎనభై శాతం సీట్లు నాకే ఇస్తామని మాట ఇచ్చారు.. ఆ మాట పట్టించుకోలేదు. నాకు టికెట్లు ఇవ్వాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఎలా చెబుతాడు. పదవులు కావాలనుకుంటే నేను బీఆర్ఎస్‌లోకి వెళ్లేవాడిని. పీసీసీ అధ్యక్షుడు కావాల్సి నోడిని నా హక్కుల కొసం పోరాటం చేసే పరిస్థితి వచ్చింది. జీవన్ రెడ్డి అణగదొక్కాలన్నదే మీ ఆలోచన. చంద్రబాబు, కేసీఆర్‌ల మీద పోరాటం చేశాను.. ఇప్పుడు రేవంత్‌రెడ్డి మీద పోరాటం చేస్తాను. అడుగులకి మడగులు ఒత్తేటోళ్ళే మీకు కావాలా? రాహుల్ గాంధీ ఆలోచనలకు అనుగుణంగా నడిచే వాణ్ని అణగదొక్కారు. బతకవచ్చిన పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వం సపహాదారుడా? పోచారం ఇప్పటివరకు ఏం సలహాలు ఇచ్చాడని సీనియర్ నేత జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. పార్టీ ఫిరాయింపుల అంశంలో రాహుల్ నిర్ణయానికి వ్యతిరేకంగా రాష్ట్ర నాయకత్వం ప్రవర్తిస్తోందని జీవన్ రెడ్డి మండిపడ్డారు. హైకమాండ్ తీరు, పార్టీలోకి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను తీసుకున్న కారణంగానే మనస్తాపంతో పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ కష్టార్జితమని.. పదేళ్లు తమను ఇబ్బంది పెట్టిన వారిని తీసుకువచ్చి పార్టీలో చేర్చుకుంటారా? అంటూ ధ్వజమెత్తారు. తెలంగాణ కాంగ్రెస్ నిర్ణయాలు జాతీయస్థాయిలో ప్రభావితం చూపబోతున్నాయని.. 'జై భీమ్-జై సంవిధాన్-జై బాపు' నినాదాలకు తూట్లు పొడిచారంటూ విమర్శించారు. కాంగ్రెస్‌ను వీడటం బాధగా ఉన్నా తప్పడం లేదంటూ మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వివరించారు.

## జీవన్ రెడ్డి పార్టీని వీడడం బాధాకరం

**పార్టీలో ఉంటూనే పోరాడాల్సింది: మల్లు**


**హైదరాబాద్, మార్చి25 :** మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి క్రమశిక్షణతో పని చేశారని, ఆయన పార్టీలోనే ఉండి ఉంటే బాగుండేదని ఎంపీ మల్లు రవి అన్నారు. జీవన్ రెడ్డి పార్టీ విడిపోవడం చాలా బాధాకరమని, పార్టీలోనే ఉండి తనకు కావాల్సిన దాని గురించి అడిగి ఉండాల్సిందని అన్నారు. గొప్ప సిద్దాంతాలున్న కాంగ్రెస్ పార్టీలో పని చేయడం గొప్ప విషయమని, కొన్ని రాజకీయ సమీకరణాల కారణంగానే అందరికీ పదవులు రావడం లేదని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ సిద్దాంతాలకు, తెలంగాణ ప్రజల అవసరాలకు అనుగుణంగానే సీఎం రేవంత్ రెడ్డి పాలన చేస్తున్నారని మల్లు రవి అన్నారు. రేవంత్ రెడ్డి మంచి ప్రజాదరణ ఉన్న నాయకుడని, గొప్ప వ్యూహకర్త అని ప్రశంసించారు. జీవన్ రెడ్డి లాంటి క్రమశిక్షణ గల నాయకులు పార్టీ వీడడం బాధాకరమని, ప్రభుత్వం చక్కని పాలన అందించాలంటే కొంత సర్దుకు పోవాలని సూచించారు. తాను కూడా గతంలో చాలా అవకాశాలు కోల్పోయానని, అయినా పార్టీలోనే ఉండి పోరాటం చేశానని చెప్పారు. జీవన్ రెడ్డి మనసు మార్చుకొని పార్టీలో కొనసాగాలని, పరిస్థితులను బట్టి నాయకులకు అవకాశాలు వస్తాయని అన్నారు. మంచి నాయకులకు మంచి అవకాశాలు తప్పకుండా వస్తాయన్నారు.

# బిఆర్ఎస్ హయాంలో డబుల్ బెడ్రూమ్‌లు, ఇప్పుడు ఇందిరమ్మ ఇండ్లు ఎన్ని ఇచ్చారో చెప్పండి

- అసెంబ్లీలో ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్

హైదరాబాద్, మార్చ్25 (జన సంఘర్షణ)

గత పది సంవత్సరాల కాలంలో నియోజక వర్గంలో ఒక బైంసా పట్టణంలో తప్ప డబుల్ బెడ్ రూమ్ ఇంండ్ల నిర్మాణాలు బి ఆర్ఎస్ హయంలో ఎక్కడ పూర్తి కాలేదని, అప్పుడు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, రెండు సంవత్సరాల్లో ఇందిరమ్మ ఇండ్లు ముధోల్ నియోజకవర్గంలో పాటు రాష్ట్రమంతా ఎన్ని ఇచ్చారో వివరాలు ఇవ్వాలని అసెంబ్లీలో ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ కోరారు. బుధవారం ఆయన ఇందిరమ్మ ఇండ్ల విషయంలో మాట్లాడారు. పేదలకు డబుల్ బెడ్ రూమ్ లు ఇస్తానని బిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. గత ప్రభుత్వ హాయంలో డబుల్ బెడ్రూంలు నిర్మించుకున్న లబ్ధిదారులకు బిల్లులు చెల్లించాల్సిందిగా కోరారు. ప్రస్తుత ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలన్నారు. ముధోల్ నియోజకవర్గం వెనుకబడిన ప్రాంతమని పెద్ద మొత్తంలో ఇండ్లు కేటాయించాల్సిందిగా కోరారు. గత పది సంవత్సరాల పాలకుల మూలంగా పేదోళ్లు గృహ నిర్మాణానికి నోచుకోలేదని, ఇప్పటికైనా అప్పటి ప్రభుత్వం మంజూరు చేసిన ఇండ్లకు బిల్లులు ఇవ్వడంతోపాటు డబుల్ బెడ్ రూమ్ నిర్మాణాల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించాల్సిందిగా కోరారు. అదే విధంగా గత పది సంవత్సరాల పాలకులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కావాలంటే కమిషన్‌లకు కక్కుర్తి పడి వ్యవస్థను




నాశనం చేశారని అప్పటి పాలకులపై బిజెపి ఎమ్మెల్యే లు మండి పడ్డారు.

# ముధోల్ పట్టణ హిందూ ఉత్సవ కమిటీ నూతన కార్యవర్గం ఎన్నిక

ముధోల్, మార్చ్25 (జన సంఘర్షణ)

ముధోల్ పట్టణంలో హిందూ ఉత్సవ కమిటీ నూతన కార్యవర్గాన్ని గ్రామస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శ్రీ రామ మందిరంలో నిర్వహించిన సమావేశంలో వీడిసి అధ్యక్షులు వరగంటి విట్టల్, ఉపాధ్యక్షులు పల్లోల్ల నాగేష్, కోశాధికారి వెంకటేష్ జిందంవార్, సభ్యులు వెంకటపూర్ పోతన్న, కప్పటి పోతన్న తదితరుల సమక్షంలో ఈ ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులుగా రోళ్ళ రమేష్, అధ్యక్షులుగా బోయిడి వినయ్, ఉపాధ్యక్షులుగా బత్తిన్ శంకర్, భూమాజోల్లా ప్రవీణ్, కుప్టి దత్తు, ప్రధాన కార్యదర్శిగా ముడుగుల జీవన్, కోశాధికారిగా రోళ్ళ బాలాజీ, జాయింట్ సెక్రటరీలుగా కోట్ల మహేష్, గోసుల రాజు, వడ్ల విట్టల్ ఎన్నికయ్యారు. అలాగే సలహాదారులు సభ్యులుగా విష్ణు భీడే మహారాజ్, మాధన్ మోరే, కందోళ్ల గంగాధర్, దేవోజి బాబు, ముత్యపువార్ మారుతి, మేకల చిన్న భూమన్న,



ధర్మేంద్ర దేశ్ముఖ్, గడ్డం సుభాష్, భాస్కరోళ్ల లవన్, బర్మోల్ల బోజన్న, సంగోల్ల శ్యామ్, బర్మోల్ల సాయినాథ్, ముత్యాలోల్ల శంకర్, దప్కల్ లస్మన్న, దేవోజి భూమేష్, పచినోళ్ళ సాయినాథ్, మైత్రి సాయినాథ్, పోతులవార్ రమేష్, శంకర్ (శంకు) పటేల్, శివరాం, గుండెవార్ సాయిలు, సంగోల్ల ప్రకాష్, సంతోష్ శిందే, సంజీవ్ కోమటి, ధర్మాజోల్లా శంకర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కార్యవర్గానికి అభినందనలు తెలియజేశారు. కొత్త కమిటీ హిందూ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తూ పట్టణంలో సాంప్రదాయాలను మరింతగా అభివృద్ధి చేస్తామని తెలిపారు.

# జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరత లేదు ఎలాంటి వదంతులను నమ్మవద్దు

బోధన్ : మార్చి 25 జన సంఘర్షణ

నిజామాబాదు జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరత లేదు ఎలాంటి వదంతులను నమ్మవద్దు. పోలీస్ కమీషనర్ వెల్లడి. జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరత లేదని నిజామాబాదు పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య, ఐ.పి.ఎస్. స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో ప్రచారంలో ఉన్న వదంతుల కారణంగా ప్రజలు ఆందోళనకు గురవుతూ, ఒకేసారి పెద్ద సంఖ్యలో పెట్రోల్ బంకులకు వెళ్లి వాహనాల్లో ఫుల్ ట్యాంక్ నింపించుకోవడం వల్ల అనవసర రద్దీ, అంతరాయం ఏర్పడుతున్నదని తెలిపారు. జిల్లాలోని అన్ని పెట్రోల్ బంకుల్లో సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని, సరఫరా కూడా నిరంతరంగా కొనసాగుతున్నదని పేర్కొన్నారు. ఎటువంటి కొరత పరిస్థితి లేదని, ప్రజలు అవసరానికి మించి ఇంధనం నిల్వ చేసుకోవద్దని సూచించారు. అలా చేయడం వల్ల ఇతరులకు అసౌకర్యం కలుగుతుందని తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలను నమ్మకూడదని, నిర్ధారించని సమాచారాన్ని షేర్ చేయడం ద్వారా గందరగోళం సృష్టించవద్దని పోలీస్ కమీషనర్ విజ్ఞప్తి చేశారు. జిల్లాలో శాంతిభద్రతలు కాపాడేందుకు పోలీసులు అప్రమత్తంగా ఉన్నారని, వదంతులు వ్యాప్తి చేయడం లేదా ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే చర్యలు చేపడితే, సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.




# అక్రమ అరెస్టులతో గిరిజన లంబాడీల ఉద్యమాలను ఆపలేరు

బోధన్: మార్చి 25 జన సంఘర్షణ

బోధన్ పట్టణంలోని బంజారా సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం నుండి అరెస్ట్ పోలీసులు నిర్వహించారు. నిర్వహించిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో భాగంగా, నిజామాబాదు జిల్లా బోధన్ నియోజక వర్గంలోని అన్ని బంజారా సంఘాల నాయకులను పోలీసులు అక్రమంగా ఉదయం 5 గంటలకు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కి తరలించడం జరిగింది. బోధన్ మండల అధ్యక్షులు విశ్వనాధ్ నాయక్‌ని, ఏఐబిసిసి బోధన్ పట్టణ అధ్యక్షులు దెగవత్ దూప్ సింగ్ నాయక్‌ని ,గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ జాదవ్‌ని, ఏఐబిసిసి ఉపాధ్యక్షులు దేవసోత్ సంతోష్ నాయక్, కొర్రా బంతి లాల్ నాయక్ ప్రధాన కార్యదర్శి , బలరాం నాయక్ బంజారా నాయకులు, తదితరులను బోధన్ పోలీస్ స్టేషన్‌కు పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి తరలించారు.ఏ ప్రభుత్వం ఏర్పడిన కూడా లంబాటీలకు అన్యాయం చేస్తూనే వస్తున్నారు. బడ్జెట్‌లో ఎస్టీలకు నిధులు కేటాయింకజాడంలోను అన్యాయం చేస్తూనే ఉన్నారు.న్యాయం చేయకపోతే ఉద్యమాలు మరింత ఉధృతం అవుతాయని హెచ్చరించారు.




# బొప్పాపూర్ ప్రైమరీ పాఠశాలను బోధన్ సబ్ కలెక్టర్ సందర్శించారు

బోధన్: మార్చి 25 జన సంఘర్షణ

రుద్రూర్ మండలంలోని ఎంఈఓ తో కలిసి రుద్రూర్ మండలం బొప్పాపూర్ గ్రామంలోని మండల ప్రైమరీ పాఠశాలను బుధవారం బోధన్ సబ్ కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా సిబ్బంది, విద్యార్థుల హాజరు రిజిస్టర్లను పరిశీలించి, విద్యార్థుల గైర్హాజరు తగ్గించేందుకు సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చారు.అదనంగా, 3వతరగతి, 6వ తరగతి విద్యార్థుల మిడ్‌లైన్, ఎండ్‌లైన్ పరీక్ష పత్రాలను పరిశీలించారు. విద్యార్థుల చదవడం, వ్రాయడం నైపుణ్యాలను కూడా అంచనా వేసి, వాటిని మెరుగుపరచడానికి కేంద్రీకృత ప్రయత్నాలు చేయాలని సూచించారు. విద్యార్థుల మొత్తం ప్రదర్శన సంతృప్తికరంగా లేదని గమనించారు. ఉపాధ్యాయులు పీరియడ్ ప్లాన్ ప్రకారం వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. అలాగే టీచర్ సపోర్ట్ గ్రూప్ విద్యార్థులకు అదనపు శ్రద్ధ చూపించి వారి అభ్యాస ఫలితాలను మెరుగుపరచాలని సూచించారు.



# మండలంలోని పలు సమస్యలను పరిష్కరించండి..



రాజంపేట :మార్చ్ 25 (జనసంఘర్షణ)

ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని రాజంపేట మండలంలో గల వివిధ గ్రామాలలోని పలు సమస్యలను పరిష్కరించే విధంగా చూడాలని కోరుతూ రాజంపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర ప్రణీత్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుని మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలను వివరించారు. అరగొండ నుండి కొండాపూర్ వరకు బిటి రోడ్డు, ఫారెస్ట్ సమస్యలు, ఆర్గొండ నుండి అన్నారం వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులు, కొండాపూర్ చెరువు మరమ్మత్తులు, అన్ని గ్రామాలలో హైమాస్ లైట్లు ఏర్పాటు చేయుట, కొండాపూర్ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, షేర్ శంకర్ తండా నుండి మెదక్ లింక్ రోడ్డు మరమ్మతులు, సీసీ రోడ్ల విషయంపై ఎమ్మెల్యే కు వినతి పత్రాన్ని అందజేశారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సమస్యలకు వెంటనే పరిష్కారం అయ్యేలా చూస్తా అని హామీ ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు సల్మాన్, మండల సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు ఎర్ర విక్రాంత్ రెడ్డి, ఆర్గోశీడ గ్రామ ఉప సర్పంచ్ తుల రవి,వార్డు సభ్యులు సంగమేశ్వర్, సుధాకర్ రెడ్డి, నవీన్, భాస్కర్,గ్రామ అధ్యక్షులు చౌదరి రాజు,మండల నాయకులు శ్రీకాంత్ రెడ్డి, సంజీవ రెడ్డి పాల్గొన్నారు.

# డీఎల్‌పీవో వీరాపూర్ గ్రామపంచాయతీ సందర్శన..

మార్చ్ 25( జన సంఘర్షణ)



బిర్కూర్ మండలంలోని వీరాపూర్ గ్రామ పంచాయతీ నందు డీఎల్‌పీవో బుధవారం సందర్శించారు.
అలాగే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణము పనులను పరిశీలించడం జరిగింది. కంపోస్టు షెడ్ ను సందర్శించి ఎరువు తయారు ప్రక్రియను పరిశీలించి తగు సూచనలు చేయడం జరిగింది. గ్రామ పంచాయతీ రికార్డులను పరిశీలించి పంచాయతీ కార్యదర్శికి పలు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీఎల్‌పీవో, ఎంపీవో బీర్కూర్, సర్పంచ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.





# యాక్సిడెంట్ అయిన యువకుడికి ఆర్థిక సాయం..

మార్చ్ 25 (జనసంఘర్షణ)



గత 12 రోజుల క్రితం పోతంగల్ మండలం హంగర్గ గ్రామానికి చెందిన డప్పు గంగాధర్ అనే యువకుడు పోతంగల్ గ్రామ సమీపంలో యాక్సిడెంట్ అయి నిజామాబాద్ జిల్లా గవర్నమెంట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఉన్నాడు. అతనికి భార్య, సంవత్సరం వయసు కూతురు ఉంది. అసలు చేతిలో చిల్లి గవ్వ కూడా లేని వీరి పరిస్థితిని చూసి గ్రామ యువకులు ఈశ్వర్, సర్పంచ్ భాస్కర్, అతని క్లాస్మేట్ విశ్వనాథ్ లు కలిసి భిర్కూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు సితలే రమేష్ డాక్టర్‌కి తెలియజేయడంతో రమేష్ గారి వాట్సాప్ స్టేటస్ ద్వారా 25,500 రూపాయలు డబ్బులు జమచేసి నిజామాబాద్ జిల్లా గవర్నమెంట్ హాస్పిటల్ కి వెళ్లి ఈ రోజు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సితలే రమేష్, సర్పంచ్ భాస్కర్, జంగం శివ కుమార్, దుర్కి గోపాల్, దుక్రీ భజరంగ్, ఈశ్వర్, సందీప్, నేరడి రవి లు పాల్గొన్నారు.



# కేంద్ర రక్షణ శాఖామంత్రి రాజ్ నాథ్ సింగ్‌తో వేమిరెడ్డి దంపతుల భేటీ

నెల్లూరు జిల్లా- (జనసంఘర్షణ)

కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌ని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం ఢిల్లీలోని కేంద్రమంత్రి కార్యాలయంలో ఆయన్ను కలిసిన వేమిరెడ్డి దంపతులు రాజ్ నాథ్ సింగ్‌ని శాలువాతో ఘనంగా సత్కరించి శ్రీ వారి ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రితో భేటీ అయ్యి వివిధ అంశాలపై వేమిరెడ్డి దంపతులు చర్చించారు.



జన సంఘర్షణ
గురువారం
26 మార్చి 2026

# సచివాలయ ఉద్యోగిపై దాడి అమానుషం

❑ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

పలమనేరు,మార్చి 25 (జన సంఘర్షణ ) :

తిరుపతి మున్సిపల్ పరిధిలోని ప్రకాశం రోడ్డు సచివాలయం (25/1) వార్డు అడ్మిన్ నాగార్జునపై, సీన్ ప్రింటర్స్ ఓనర్ వసంత కుమార్, అతని అనుచరులు చేసిన భౌతిక దాడిని పలమనేరు తాలూకా ఏపీఎన్జీజీవోస్, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగ సమాఖ్య తీవ్రంగా ఖండించాయి. ఈ ఘటనపై చర్చించేందుకు స్థానిక ఎన్జీఓ హోం నందు నిర్వహించిన సమావేశంలో గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు హరి, జిల్లా అధ్యక్షులు రమణ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా సచివాలయ ఉద్యోగులు విధి నిర్వహణలో భాగంగా అనేక సర్వేలు నిర్వహిస్తూ, ఇంటింటికీ తిరిగి ప్రజలకు సేవలు అందిస్తున్నారని తెలిపారు. పన్ను వసూలు కోసం వెళ్లిన అధికారిపై ఇలాంటి హేయమైన దాడికి పాల్పడటం అత్యంత దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు నిర్భయంగా తమ బాధ్యతలు నిర్వహించుకునేలా, దాడికి పాల్పడిన వారిపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేసి రిమాండ్‌కు పంపాలని వారు కోరారు. పలమనేరు తాలూకా




ఏపీఎన్జీజీవో సంఘం అధ్యక్షులు ఆనందబాబు ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తూ, విధి నిర్వహణలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగి పై దాడికి తెగబడిన సదరు యజమాని యొక్క ట్రేడ్ లైసెన్స్‌ను తక్షణమే రద్దు చేయాలని, నేరస్థులను వెంటనే అరెస్ట్ చేసి చట్టం ముందు దోషిగా నిలబెట్టి తగువిధంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ఇలాంటి చర్యలను సహించేది లేదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎన్జీజీవోస్ నాయకులు జలంధర్ నాయుడు, దామోదర్ నాయుడు, రాజు, సభ్యులు జ్యోతీశ్వరన్, ప్రభాకర్ రెడ్డి, పుల్లారావు, కేశవ రెడ్డి, షరీఫ్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ, పెన్షనర్లను తీవ్రంగా నష్టపరిచిన కూటమి ప్రభుత్వం

❑ వై.యస్ఆర్‌టిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎన్ఎస్ రెడ్డి

పలమనేరు, మార్చి 25 (జన సంఘర్షణ ) :




కూటమి ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లను ఆర్థికంగా తీవ్రంగా నష్టపరిచిందని వై.ఎస్.ఆర్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఎన్. సోమ చంద్రారెడ్డి విమర్శించారు. పి.ఆర్.సి గడువు పూర్తై మూడు సంవత్సరాలు, ప్రభుత్వము అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్నా ఇంతవరకు మధ్యంతర భృతి (ఐ . ఆర్) ప్రకటించలేదని, పి.ఆర్.సి కమిటీని ఇంతవరకు నియమించలేదన్నారు. గతంలో పి.ఆర్.సి 1.7.2018 నుండి అమలు చేయాల్సి ఉండగా తెలుగుదేశం ప్రభుత్వమే జనవరి 2019లో ఐ.ఆర్ 20% ప్రకటించి ఏప్రిల్ 2019 నుండి అమలు అయ్యేటట్లు ఉత్తర్వులు ఇచ్చారన్నారు. తదుపరి అధికారంలోకి వచ్చిన వై.యస్. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆ జీవోను రద్దు చేసి 27% ఐ. ఆర్ ప్రకటించి జూలై 2019 నుండి అమలు చేశారన్నారు. అంటే పి.ఆర్.సి గడువు ముగిసిన సంవత్సరానికి ఆర్థిక ప్రయోజనం కల్పించారన్నారు. ప్రస్తుతం పి.ఆర్.సి గడువు దాటి మూడు సంవత్సరాలు అయినా ఐ. ఆర్ ప్రకటించలేదన్నారు. దీని ప్రభావం రాబోవు కాలంలో అమలు చేసే పిఆర్సి పై పడుతుందన్నారు. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. అంతేకాకుండా ఈ సంవత్సరం జనవరి 14వ తేదీన 30 నెలల డి.ఆర్ బకాయిలు విడుదల చేశారని, అందులో 30, 40% మందికి ఇంతవరకు జమ కాలేదన్నారు. ఇంతవరకు దీనిపై సమాధానం లేదన్నారు. అదేవిధంగా పదవీ విరమణ పొందిన వారికి గ్రాట్యుటీ నిలిపివేసిన సందర్భం చరిత్రలో లేదన్నారు. అయితే ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2024 జులై నుండి గ్రాట్యుటీ చెల్లించలేదన్నారు. ఈ రెండు సంవత్సరాల కాలంలో ఉద్యోగ సంఘాలు సాధించింది ఒక విడత కరువు బత్యం పొందడం మాత్రమేనన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఐ ఆర్ వెంటనే ప్రకటించి పి.ఆర్.సి కమిటీని నియమించాలన్నారు. డి ఏ బకాయిలు రాని వారికి వెంటనే చెల్లించాలన్నారు. మరి గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేయడం మానుకోవాలన్నారు. పదవ తరగతి పరీక్ష పత్రాల మూల్యాంకనంలో మార్పులు తెచ్చి ఉపాధ్యాయులను భయాందోళనలకు గురి చేయడం తగదన్నారు. మూల్యాంకనంలో పాత విధానాన్ని అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# పంగూరుకు శాశ్వత త్రాగు నీటి పరిష్కారం

❑ ఎంపీ గురుమూర్తికి కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు

శ్రీకాళహస్తి మార్చ్ 25 (జన సంఘర్షణ ):


తిరుపతి పార్లమెంటు పరిధిలోని శ్రీకాళహస్తి నియోజకవర్గం పంగూరు గ్రామంలో సంవత్సరాలుగా కొనసాగుతున్న తాగునీటి సమస్యకు తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి శాశ్వత పరిష్కారం చూపించారు. పంగూరు గ్రామ సర్పంచ్ వల్లేటి లక్ష్మీ ప్రసన్న అభ్యర్థన మేరకు గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించి, ఎంపీ నిధుల నుంచి రూ.10 లక్షలు మంజూరు చేశారు. ఈ నిధులతో నిర్మించిన వాటర్ ప్లాంట్ పనులు పూర్తయ్యాయి. బుధవారం గ్రామ సర్పంచ్, వల్లేటి లక్ష్మీ ప్రసన్న గ్రామస్థులతో కలిసి ప్లాంట్‌ను ప్రారంభించారు. చాలా కాలంగా తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్న పంగూరు ప్రజలకు ఇప్పుడు స్వచ్ఛమైన నీరు అందుబాటులోకి రావడంతో గ్రామస్తులలో ఆనందం వెల్లివిరిసింది. తమ సమస్యను గుర్తించి వెంటనే చర్యలు తీసుకొని నిధులు మంజూరు చేసి గ్రామానికి ఉపశమనం కలిగించిన ఎంపీ మద్దిల గురుమూర్తికి గ్రామస్థులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



# వైయస్సార్ ఘాట్ వద్ద శ్రద్ధాంజలి ఘటించిన తలపా దామోదరం రెడ్డి

శ్రీకాళహస్తి మార్చ్ 25 (జన సంఘర్షణ ):

వైస్సార్ కడప జిల్లా, ఇడువులపాయ వద్ద గల వైయస్సార్ ఘాట్ వద్ద పిసిసి



అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డితో కలిసి శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి వైయస్సార్‌కు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ..రాజకీయాల్లో మహోన్నతమైనటువంటి స్థానంలో చిరస్థాయిగా నిలిచిపోయిన ఏకైక నాయకుడు వైయస్సార్ అని పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వైఎస్ఆర్ ని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతుల అపర భగీరధుడిగా, పేద విద్యార్థుల ఆశాకిరణంగా, పేద రోగుల సంజీవనిగా, నిరంతరం పేద ప్రజల కోసమే జీవించినటువంటి ఏకైక నాయకుడు దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డిని కొనియాడారు.

# జాతీయస్థాయి సివిల్ సర్వీసెస్ ఖో-ఖో పోటీలో జిల్లా ఉద్యోగుల ప్రతిభ

❑ అభినందించిన ఎం.పి.డి.ఒ. మధుసూదన్

కార్వేటినగరం: మార్చి 25 (జన సంఘర్షణ )



జాతీయస్థాయి సివిల్ సర్వీసెస్ ఖో-ఖో పోటీల్లో రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తూ ప్రతిభ కనబరిచిన ఉద్యోగి మనోజ్ కుమార్ (ఇంజనీరింగ్ అసిస్టెంట్, కార్వేటినగరం) అభినందించారు. మార్చి 19 నుండి 22 వరకు పూణేలో నిర్వహించిన జాతీయస్థాయి సివిల్ సర్వీసెస్ ఖో-ఖో పోటీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టు విశేష ప్రతిభ కనబరిచి కాంస్య పతకాన్ని సాధించింది. కోచ్‌గా పి. మనోజ్ కుమార్ (ఇంజనీరింగ్ అసిస్టెంట్, కార్వేటినగరం) సేవలందించారు. రాష్ట్ర జట్టు జాతీయ స్థాయిలో కాంస్య పతకం సాధించడం పట్ల ఎం.పి.డి.ఒ. మధుసూదన్, ఎ.ఓ. విద్యావతి, మండల పార్టీ ప్రెసిడెంట్ చెంగలరాయల్ యాదవ్, పిఆర్ఎఇ దినేష్ తదితర కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలిపారు.

# ప్రజల సమస్యల పరిష్కారంలో సర్పంచులు ముందుండాలి

వీకోట, మార్చ్ 25(జన సంఘర్షణ )



ప్రజల సమస్యలను పరిష్కరించడంలో సర్పంచులు ముందుండి నడిపించాలని ఎంపీపీ యువరాజ్ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో గత ప్రభుత్వ హయాంలో సర్పంచ్ గా గెలుపొందిన వారికి సన్మాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఏప్రిల్ రెండవ తేదీ నాటికి సర్పంచుల పదవీకాలం ముగియనుండడంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. తాము పదవిలో లేమని ప్రజలు ఇబ్బందులు పడుతుంటే చూస్తూ ఊరుకోవద్దని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆయన కోరారు. అధిష్టానం ఆదేశాల మేరకు ప్రజలతో మమేకమై రాబోవు ఎన్నికల్లో సైతం విజయదుందుబి మోగించాలని ఆయన అన్నారు. ఇప్పటివరకు సర్పంచ్లు చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి పెండింగ్లో ఉన్న బిల్లులను గ్రామపంచాయతీ సెక్రటరీలు చెల్లించాలని, వారిని ఇబ్బందులకు గురి చేయవద్దని ఆయన అన్నారు. ఐదు సంవత్సరాల పాటు అవకాశం కల్పించిన ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. పంచాయతీ వార్డు సభ్యులు, సర్పంచులు యధావిధిగా ప్రజలతో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయవలసిన బాధ్యత మీపై ఉందన్నారు. పదవీ కాల సమయంలో అభివృద్ధి పనులను చాలా వేగంగా చేపట్టడం సంతోషదాయకమన్నారు. సిమెంట్ రోడ్లు, మురుగునీటి కాలువల నిర్మాణం, రక్షిత మంచినీటి పథకాలు ఏర్పాటు, పేదలకు పక్కా గృహాల నిర్మాణం, పేదలకు పెన్షన్లు ఇలా చెబుతూ పోతే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం గర్వకారణంగా ఉందన్నారు. సర్పంచులకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా మరొక్కసారి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఈవో ఆర్ డి, పలువురు సర్పంచులు పాల్గొన్నారు.

# పోతంగల్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత వైద్య శిబిరం

పోతంగల్/ మార్చి 25 /( జన సంఘర్షణ)

నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండలం పోతంగల్ ప్రభుత్వ ఆసుపత్రి నందు



నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ మెడికల్ కాలేజ్ తరపున బుధవారం రోజు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి పోతంగల్ మండలం చుట్టుపక్కల గ్రామాల వాళ్ళు అధిక సంఖ్యలో వచ్చి వైద్యం చేయించుకుని ఉచిత మందులు తీసుకున్నారు, ఈ వైద్య శిబిరానికి 1 జనరల్ మెడిసిన్, 2 పీడియాట్రిక్, 3 గైనిక్, 4 ఆరో బొక్కల డాక్టర్ ,5 దంతల డాక్టర్, 6 కంటి డాక్టర్ పాల్గొని రోగులను మెరుగైన వైద్యం అందించి ఉచిత మందులు ఇచ్చారు.

# పోతంగల్ గ్రామ తైబజార్ వేలం పాట

పోతంగల్ మార్చ్ 25/ (జన సంఘర్షణ )



పొతంగల్ మండల కేంద్రంలోని లో బుధవారం వారి సంత, వారం సంత, మేకల సంత, పశువధ లను వేలం పాట వేయడం జరిగింది. రోజువారి సంత 1,50,000. లకి చెట్టి ప్రవీణ్ కైవసం చేసుకున్నారు, వారం సంత 4,60,000. ఎర్రోళ్ల లక్ష్మణ్ మధ్యలో ఆగింది. మేకల సంత కన్నం రమేష్ 5,00,000 మధ్యలో ఆగింది. పశు వాద6100 ఇబ్రహీం కైలాసం చేసుకున్నారు,ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కల్లూరు సంధ్య బజరంగ్, గ్రామ సెక్రెటరీ యాదవ్, ఉప సర్పంచ్ నబి, వార్డ్ నెంబర్ పంచ్ రెడ్డి అనిల్, జిపి సిబ్బందులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు. గ్రామ సెక్రెటరీ యాదవ్ మాట్లాడుతూ ఇంకా రెండు రోజులలో మళ్లీ వేలంపాట కొనసాగిస్తామని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో, సెక్రెటరీ యాదవ్ ,సర్పంచ్ కల్లూరి సంధ్య, బజరంగ్, ఉప సర్పంచ్, గులాం నబి, మాజీ ఉపసర్పంచ్ వినోద్, హనుమాన్లు, పబ్బా ఎర్రన్న, సాయబోయి తదితరులు పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు ఎన్నారై కోనేరు శశాంక్ ఆర్థిక సహాయం

కోటగిరి/మార్చ్ 25/,(జన సంఘర్షణ)



నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రానికి చెందిన గొంటి సాయవ్వ (65) అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందగా ఆమె కుటుంబ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా బాన్సువాడ నియోజకవర్గ బిజెపి నాయకులు, ఎన్ఆర్ఐ కోనేరు శశాంక్ అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేశారు. మృతురాలి వివరాలు కోటగిరి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు వేముల నవీన్ ద్వారా తెలుసుకున్న కోనేరు శశాంక్ తన కోనేరు ట్రస్ట్ ఆధ్వర్యంలో అంతక్రియలకు రూ.5000 ఆర్థిక సాయం అందించారు. ఆమె మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపిన ఎన్నారై కోనేరు శశాంక్ వారి కుటుంబీకులను కలిసి ఆర్థిక సహాయాన్ని మృతురాలి భర్త రాములు కు అందజేశారు. ఈ కార్యక్రమంలో.. బిజెపి మండల అధ్యక్షుడు వేముల నవీన్, నాయకులు మామిడి శ్రీనివాస్, సీనియర్ నాయకులు స్థానిక నాయకులు కన్నం శ్రీనివాస్, హస్కుల రవి తదితరులు ఉన్నారు.

## బోల్సా గ్రామంలో రూ.20 లక్షల సీసీ రోడ్డు నిర్మాణానికి ప్రొసీడింగ్స్ అందజేత

భైంసా, మార్చ్25 (జన సంఘర్షణ)



తానూర్ మండలంలోని బోల్సా గ్రామ అభివృద్ధికి మరో ముందడుగు పడింది. గ్రామంలోని పోచమ్మ టెంపుల్ నుండి మహాదేవ్ మందిర్ వరకు సుమారు రూ.20 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణానికి సంబంధించిన ప్రొసీడింగ్ కాపీలను ఈ రోజు కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారికంగా అందజేశారు. భైంసా పట్టణం బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శంకర్ చంద్రే ఆధ్వర్యంలో, నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీపీ చంద్రకాంత్ యాదవ్ నాయకత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చందూలాల్ పాటిల్, బెంబెర్ సర్పంచ్ చుక్క బొట్ల జ్యోతి లక్ష్మణ్, ఝురి బి తండా సర్పంచ్ ధనసింగ్, అలాగే జంగు పోతున్న యాదవ్ తదితర నాయకుల ఆధ్వర్యంలో గ్రామ ప్రతినిధులకు ప్రొసీడింగ్స్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావుకి, అలాగే ముధోల్ మాజీ శాసనసభ్యులు, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నారాయణరావు పటేల్‌కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణంతో ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయని, గ్రామ అభివృద్ధికి ఇది కీలకమని నాయకులు తెలిపారు.

## కోటగిరిలో అనుమతులు లేకుండా నిర్మిస్తున్న రైస్ మిల్లులపై చర్యలు తీసుకోవాలి

కోటగిరి/మార్చ్ 25/(జన సంఘర్షణ)



నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల పరిధిలో నిర్మిస్తున్న అనేక రైస్ మిల్లులు ఎటువంటి అనుమతులు లేకుండా ఎన్‌ఓసీలు తీసుకోకుండా సరైన పార్కింగ్‌లు లేకుండా రైస్ మిల్లులు నిర్మిస్తున్నారని బిజెపి నాయకులు డిమాండ్ చేస్తున్నారు . అనుమతులు లేకుండా రైస్ మిల్ నిర్మించడం వల్ల ఆక్సిడెంట్లు జరుగుతున్నాయని అన్నారు. ఎక్కడైతే కొత్త రైస్ మిల్లులు నిర్మిస్తున్నారో అక్కడ తనానికి చేసి అధికారులు అనుమతులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం శివారులో ఉన్న పొలాలకు సంబంధించి ఎన్‌ఓసిలు తీసుకోకుండానే రైస్ బిల్లులను చూస్తున్నారనేది ప్రధాన కారణం దీనిపై సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని బిజెపి నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గం నాయకులు కోనేరు శశాంక్, కోటగిరి రుద్రూర్ మండలాల బిజెపి అధ్యక్షులు వేముల నవీన్, హరిబాబు, జిల్లా కౌన్సిల్ మెంబర్ ప్రశాంత్ గౌడ్, సీనియర్ నాయకులు పుల్లలమోహన్రావు, నాగేల్లి శ్రీనివాస్, గాండ్ల శ్యామ్, మామిడి శీను, మామిడి సాయిలు ,విలాస్, శ్యామ్, బొనుగే హోమన్న పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## తై బజార్‌కు వేలంపాట

బాన్సువాడ/మార్చ్ 25/( జనసంఘర్షణ)




బాన్సువాడ మున్సిపల్ పరిధిలోని తై బజార్ కు మున్సిపల్ కమిషనర్ శ్రీహరి ఆధ్వర్యంలో వేలంపాట జరిగింది. మున్సిపల్ చైర్పర్సన్ కాసుల విజయ, వైస్ చైర్ పర్సన్ రేష్మ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మేకల సంత 48 లక్షల పదివేల రూపాయలకు వేలపాట దక్కించుకున్నారు. వారంతపు సంతకు 12 లక్షల 51 వేలం పాట లో దక్కించుకున్నారు. రోజువారి సంత తొమ్మిది లక్షల పదివేల రూపాయలకు వేలం పాట పాడి దక్కించుకున్నారు. ఈ వేలం పాటలు స్థానికులు మాత్రమే పాల్గొన్నారు, స్థానికేతరులకు వేలం పాటలో అవకాశం ఇవ్వకుండా స్థానికులే వేలం పాట లో పాల్గొన్నారు. పశువుల సంత, రెండు పార్కులకు వేలం పాట కు ఎవరు ముందుకు రాకపోవడంతో వాటికి మరోసారి వేలం నిర్వహిస్తామని మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు వెల్లడించారు.

## హనుమాన్ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్తున్న గ్రామస్తులు

నిజాంబాద్ జిల్లా పోతంగల్ /మార్చి 25/(జన సంఘర్షణ )



పోతంగల్ మండల కేంద్రంలోని ఓల్డ్ పోతంగల్‌లో హనుమాన్ మందిరం పునర్ నిర్మాణం పూర్తి కావడంతో ఏప్రిల్ రెండో తేదీన విగ్రహ ప్రతిష్టాపన ఉండడంతో కొత్త విగ్రహాలు రావడం జరిగింది. ఇట్టి విగ్రహాలను ప్రతిష్టాపనకు ముందు 11 రోజులు మాలధారణ ధరించి నిష్టగా ఉన్న భక్తులు గ్రామస్తులు కలిసి విగ్రహాలను ఊరేగింపుగా హనుమాన్ మందిర్ వద్దకు తీసుకురావడమే కాకుండా మాల ధరించిన స్వాములు గుడిలో భజనలతో పంచామృతాలతో పాలాభిషేకాలు నిర్వహి ంచి భజన నృత్యాలు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో హనుమాన్ స్వాములు గ్రామస్తులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీకి జీవన్ రెడ్డి రాజీనామా

◆ **కాంగ్రెస్ కార్యకర్తల సమక్షంలో లేఖ విడుదల చేసిన జీవన్ రెడ్డి**


జగిత్యాల్/మార్చ్ 25/(జన సంఘర్షణ)



జగిత్యాల జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. 40 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటూ, మంత్రిగా, ఎమ్మెల్సీగా కొనసాగిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. రేవంత్ రెడ్డి సర్కార్ తనను పార్టీలో సముచిత స్థానం ఇవ్వడం లేదని మొదటి నుంచి జీవన్ రెడ్డి ఆరోపిస్తూ వస్తున్నారు. ఇటీవల జగిత్యాల కాంగ్రెస్ కార్యకర్త దారుణ హత్యకు గురైతే కనీసం రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించలేదని జీవన్ రెడ్డి ఆరోపించారు. తను ప్రభుత్వంలో తనకు విలువ లేకుంటే, తాను ఎందుకు పార్టీలో ఉండాలంటూ ఆయన భావోద్వేగానికి గురయ్యారు. తల్లిలా ఉన్న పార్టీకు దూరం కావడం తనకు బాధ కలిగిస్తుందని, అయినా తప్పని పరిస్థితుల్లో పార్టీని విడాల్సిన అవసరం ఏర్పడిందని జీవన్ రెడ్డి ఈ సందర్భంగా వెల్లడించారు. బారాసా పార్టీలోకి చేరబోతున్నారని ఊహగానాలు వినిపిస్తున్నాయి. ఈ విషయంలో జీవన్ రెడ్డి ఇప్పటివరకు ఒక ప్రకటన కూడా చేయకపోవడం పట్ల జీవన్ రెడ్డి దారి ఎటు? అన్నది కార్యకర్తలు ఎదురుచూస్తున్నారు.



## కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా గైక్వాడ్ హన్మంత్



కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా గైక్వాడ్ హన్మంత్ నియమితులయ్యారు. నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం పార్టీ జిల్లా అధ్యక్షుడు నాగేష్ రెడ్డి నియామక పత్రాన్ని గైక్వాడ్ హన్మంత్‌కు అందజేశారు.కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా గైక్వాడ్ హన్మంత్ నియమితులయ్యారు. ఈ మేరకు నిజామాబాద్ జిల్లా, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం జిల్లా అధ్యక్షుడు నగేష్ రెడ్డి నియామక పత్రాన్ని గైక్వాడ్ హన్మంత్‌కు అందజేశారు. బాధ్యతగా భావిస్తా..కోటగిరి మార్కెట్ కమిటీ ఛైర్మన్ గైక్వాడ్ హన్మంత్ మాట్లాడుతూ.. తనను గుర్తించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా అవకాశం ఇచ్చిందన్నారు. బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని పేర్కొన్నారు. పార్టీకి, ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి , రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ ఛైర్మన్ కాసుల బాలరాజ్, పోచారం భాస్కర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు షాహిద్, ఎంపీటీసీ కొట్టం మనోహర్, మాజీ ఎంపీపీ గంధపు పవన్, తదితరులు పాల్గొన్నారు.

## నీళ్ల బావిలో పడి మహిళ మృతి

రాజంపేట :మార్చ్ 25 (జనసంఘర్షణ)



రాజంపేట మండలంలోని బస్వన్న పల్లి గ్రామానికి బుర్రి సంగవ్వ (58 ) అనే మహిళ బట్టలు ఉతకడానికి వెళ్లి ప్రమాదవశత్తు బావిలో పడి మృతి చెందినట్లు ఎస్సై ఎన్ రాజు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం రోజు మాదిరిగానే ఉదయం 11 గంటల సమయంలో ఎస్సీ కాలనీ సమీపంలో నీటి భావి వద్ద బట్టలు ఉతకడానికి వెళ్లిందని మధ్యాహ్నం 3:30 అయినప్పటికీ తల్లి సంఘవ ఇంటికి రాకపోయేసరికి చుట్టుపక్కల ఇండ్లలో వెతికారు. ఎక్కడ వెతికిన ఆచూకీ తెలియకపోవడంతో సమీప భావి వద్దకు చేరుకొని అక్కడ చూడగా బావినీటిలో పడి చనిపోయిందని బట్టలు ఉతకడానికి వెళ్లి అదుపుతప్పి నీటిలో పడి ఈత రాకపోవడంతో నీటిలో మనిగి ఊపిరాడక చనిపోయినట్లు తెలిపారు. మృతురాలి కుమారుడు బుర్రి రవీందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.

## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కై నియోజకవర్గంలో బూత్ స్థాయిలో రాజకీయ పార్టీల పరంగా బూత్ ఎజెంట్ల నియమాకంకై ఆర్డీఓ సూచన!

◆ **భారత దేశంలో ఎక్కడైన ఒక వ్యతికి ఒకే ఓటు అనే ప్రభుత్వ కార్యక్రమం త్వరలో ప్రారంభం!**

వేములవాడ (అర్బన్) మార్చి 25. (జన సంఘర్షణ )



వేములవాడ అర్బన్ తహసీల్దార్ కార్యాలయంలో ఈ రోజు ఉదయం 11.00 గంటలకు వేములవాడ ఆర్డీఓ రాధా బాయి ప్రభుత్వ సూచనల మేరకు వేములవాడ నియోజకవర్గం స్థాయిలో వివిధ రాజకీయ పార్టీల నేతలతో సమావేశాన్ని నిర్వహించారు. భారత దేశంలో ఒక వ్యక్తికి ఒకే ఓటు ఉండాలన్న ఉద్దేశ్యంతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) ప్రత్యేక ఓటర్ల సవరణ పేరిట త్వరలో కార్యక్రమం చేపట్టబోవుచుండేనని అందుకు గాను మన వేములవాడ నియోజకవర్గం స్థాయిలో నున్న 262 పోలింగ్ కేంద్రాల్లో ప్రభుత్వ పరంగా ప్రతి పోలింగ్ బూత్‌కు ఒకరి చొప్పున 262 మందిని బూత్ లేవల్ అధికారులను(బి ఎల్ ఓ)నియమించడం జరిగింధని ఆర్డీఓ రాధా బాయి మాట్లాడుతూ అన్నారు. గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల నుండి ప్రతి బూతుకు ఒకరు చొప్పున 262 బూతులకు బూత్ లేవల్ ఎజెంట్స్(డీఎల్ఎ )ను అన్ని వివరాలతో త్వరగా తహసీల్దార్ కార్యాలయంలో అందజేయాలని సమావేశానికి హాజరైన వివిధ రాజకీయ పార్టీల నేతలను ఆర్డీఓ కోరారు. సమావేశంలో వి.నిత్యానందరావు కాంగ్రెస్, పొలాస నరేందర్ బీఆర్ఎస్ , పిన్నింటి హన్మాండ్లు బీజేపి,చింతలకోటి రామస్వామి గౌడ్ టీడిపి,తహసీల్దార్ ఎ.జయంత్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ అబ్దుల్ రహీమ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు యూనివర్సిటీలో మట్టితో విద్యార్థులకి సాంప్రదాయ కళ వర్క్ షాప్

◆ **ప్రారంభించిన ఆచార్య వెలుదండ నిత్యనందరావు,రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు.**

హైదరాబాద్ ప్రతినిధి అంజిబాబు, మార్చి 25 (జన సంఘర్షణ):



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలో బోక్లే కార్ప్ ఇంటర్నేషనల్ ఇంటీరియర్ డిజైన్ సంస్థ సౌమిరెడ్డి సంయుక్తగా మార్చి నెల 23 నుండి ఏప్రిల్ 04 వరకు అకాడమిక్స్ లో భాగంగా శిల్పం, చిత్రలేఖనం శాఖ బి.ఎఫ్. ఏఎం. ఎఫ్. ఏ విద్యార్థులకి టెర్రకోట టెక్నిక్ లో వర్క్‌షాప్ నిర్వహించడం జరుగుతుంది. ఈ వర్క్‌షాప్‌ని విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య వెలుదండ నిత్యనందరావు, రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంత రావు ప్రారంభించారు.ఈ నేపథ్యంలో అస్సాం నుండి నిఖిల్ పాల్ (యంగ్ టాలెంటెడ్ ఆర్టిసాన్ అవార్డ్, కల్చరల్ డిపార్ట్మెంట్ అస్సాం గవర్నమెంట్ అవార్డ్ గ్రహీత) విద్యార్థులకి సాంప్రదాయ కళ అయిన మట్టితో టెర్రకోట శిల్పాలని నేర్పించడం జరుగుతుంది. ఈ వర్క్ షాప్ తదనంతరం వీటిని విశ్వవిద్యాలయం సుందరీకరణలోలో భాగంగా ఉంచటం జరుగుతుందని పి.మహేష్ కో-ఆర్డినేటర్ తెలియజేశారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు ఉపయోగించుకొని నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని మహేష్, జి.వెంకటేశ్వర్లు, జివస్ పాల్ కోరడం జరిగింది.

# కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కళాభారతిలో మీ బంగారు భవిష్యత్తుకు దిక్సూచి..




మార్చ్25( జనసంఘర్షణ)
కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కళాభారతి లో "మీ బంగారు భవిష్యత్తుకు దిక్సూచి..అనే కెరీర్ గైడెన్స్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి మాట్లాడుతూ, రాబోయే పోటీ పరీక్షల నోటిఫికేషన్లకు సిద్ధమవ్వడంలో పయనీర్ అకాడమీ, జిల్లా గ్రంథాలయం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. రానున్న కాలంలో ఉద్యోగాల జాతర ఉండబోతోందని, కామారెడ్డి జిల్లా నుండి ఎక్కువ మంది యువత ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రులకు, గురువులకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పెద్ద నగరాలకు వెళ్లి సమయం, డబ్బు వృథా చేసుకోకుండా, మన ప్రాంతంలో లభిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే, రాబోయే రోజుల్లో జిల్లా గ్రంథాలయాన్ని విస్తరించి మరింత మంది విద్యార్థులు చదువుకునేలా సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఆర్.కే గ్రూప్ ఆఫ్ కాలేజెస్ సి.ఈ.ఓ డా. యం. జైపాల్ రెడ్డి మాట్లాడుతూ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు ఇలాంటి అవకాశాలను పూర్తిగా వినియోగించుకోవాలని, కామారెడ్డి యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పయనీర్ అకాడమీ డైరెక్టర్ సందీప్ గౌడ్ మాట్లాడుతూ తమ అకాడమీ అనుభవజ్ఞులైన అధ్యాపకులతో పాటు రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించిన వారి మార్గదర్శకత్వంలో నడుస్తోందని తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని ప్రతి విద్యార్థి వినియోగించుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, డా. యం. జైపాల్ రెడ్డి ఆర్కె గ్రూప్ ఆఫ్ కళాశాల సీఈవో, మనోజ్ సాందీపని కళాశాల ప్రిన్సిపాల్, సందీప్ గౌడ్ పయనీర్ అకాడమీ డైరెక్టర్, పృధ్వీ (స్టేట్ 2వ ర్యాంకర్ -ఎస్ఐ), రాందాస్ (డిప్యూటీ తహసీల్దార్), అకాడమీ ప్రతినిధులు అమృత రాజేందర్, కళాశాలల ప్రిన్సిపల్స్, అధ్యాపకులు నవీన్, దత్త్రాత్రి విద్యార్థులు పాల్గొన్నారు.

# మానసిక ఒత్తిడితో ఒక వ్యక్తి ఆత్మహత్య..

తాడ్వాయి.మార్చ్25 (జనసంఘర్షణ)



తాడ్వాయి మండలం కనుకల్ గ్రామానికి చెందిన ఎర్రమై సానీ శివరాజు, బుధవారం ఉదయం తమ వ్యవసాయ పంట చేను గుడిసెలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు ఎస్సై నరేష్ ఆయన తెలియజేశారు. మృతుడు అతని భార్య స్వరూప వివరాల ప్రకారం తెలియజేస్తూ బుధవారం తెల్లవారుజామున సమయంలో, శివరాజు ఇంటి నుండి ఎవరికి చెప్పకుండా వెళ్లిపోయాడు. అనంతరం కుటుంబ సభ్యులు, స్నేహితులు కలిసి వెతకగా, కనుకల్ గ్రామ శివారులోని ప్రాంతంలోని తమ వ్యవసాయ పొలంలోని గుడిసెలో చెక్క కర్రకు చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న స్థితిలో కనిపించాడు అని ప్రాథమిక సమాచారం ప్రకారం, అప్పుల భారంతో కలిగిన మానసిక ఒత్తిడితో శివరాజు ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. మరణంపై కుటుంబ సభ్యులకు ఎటువంటి అనుమానం లేదని ఫిర్యాదుదారు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది. తాడ్వాయి ఎస్సై నరేష్ తెలియజేశారు.

# విలాసాగర్ ప్రైమరి పాఠశాలను పూర్వ వైభవం తీసుకొస్తా


- ◆ సర్పంచ్ ఏనుగుల కనుకయ్య
- ◆ టీచర్స్ సొంత ఖర్చులతో విద్యార్థులకు షూ పంపిణి




సిరిసిల్ల జిల్లా . బోయిన్పల్లి . మార్చి 25 . (జన సంఘర్షణ )
బోయినిపల్లి విలాసాగర్ ప్రాథమిక పాఠశాల స్కూల్ డే కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ ఏనుగుల కనుకయ్య మాట్లాడుతూ గతంలో పాఠశాల విద్యార్థులతో ఎలా ఉండేదో మళ్ళి అదే పరిస్థితి తీసుకొస్తానని, దానికి గ్రామ ప్రజలు సహకరించాలని, పక్క గ్రామాల ప్రయివేట్ పాఠశాలలకు పంపుతే జిల్లా మారుద్ది భవిష్యత్‌లో లోకల్ ఉద్యోగాలకు ఇబ్బంది అవుద్ది అని అందరు ఇక్కడే చదువాలని మంచి ఉపాధ్యాయులు ఉన్నారని టీచర్స్ వారి సొంత డబ్బులతో స్కూల్ పిల్లలకు షూ ఇవ్వడం గొప్ప మనసు అని అన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ శైలజ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బొలుగం శ్రీనివాస్, పాఠశాల టీచర్స్ మల్లేశం శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్ శైలజ, క్లస్టర్ సీఆర్పీ తిరుపతి, వార్డు సభ్యులు, పేరెంట్స్ పాల్గొన్నారు.

# "అమెరికా అల్లుడు" హాస్యనాటిక విజయవంతం

◆ నవ్వులతో సందేశం అందించిన ప్రదర్శన



హైదరాబాద్,మార్చి 25 (జన సంఘర్షణ):
సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయానికి చెందిన ఎం.పి.ఏ థియేటర్ ఆర్ట్స్ విద్యార్థి బి.సాయికిరణ్ దర్శకత్వంలో రూపొందించిన హాస్యనాటిక "అమెరికా అల్లుడు" బుధవారం రోజు నాంపల్లిలోని ఎన్టీఆర్ ఆడిటోరియంలో విజయవంతంగా ప్రదర్శించబడింది. విశ్వవిద్యాలయ పరీక్షలలో భాగంగా ప్రదర్శించిన ఈ నాటకం ప్రేక్షకులను కడుపారా నవ్వించింది. హాస్యరసంతో నిండిన ఈ ప్రదర్శనలో కుటుంబ సంబంధాలు, డబ్బు ఆశ, సమాజంలోని లోపాలను వినోదాత్మకంగా ప్రతిబింబించారు.కథలో ఒక గవర్నమెంట్ ఉద్యోగి మొదటిసారి లంచం తీసుకుంటాడు. లంచం తీసుకున్న నోటు దొంగ నోటు అని అతనికి తెలియకుండా ఉంటుంది. ఆ గవర్నమెంట్ ఉద్యోగి ఇంట్లో భార్యతో పాటు వాళ్ళ మామ కూడా ఉంటాడు . ఇంటికి వెళ్లిన తర్వాత వాళ్ళ భార్య అడిగిందని ఆ నోటు ఆమెకి ఇస్తాడు. ఆమె చూసి నువ్వు తెచ్చింది మంచి నోటు కాదు దొంగ నోటు కావాలంటే చూడు అని కథ మొదలవుతుంది . అప్పుడే ఆ ఉద్యోగి మామ వచ్చి కాసేపు సరదాగా నవ్వి బయటకు రేఖ ఆడి వస్తా అని చెప్పి వెళ్తాడు. అప్పుడే ఇద్దరు ముష్టి వాళ్ళు మాకు కళ్ళు లేవు కొంచెం అన్నం ఉంటే పెట్టండి అని గట్టిగట్టుగా అరుస్తారు. గవర్నమెంట్ ఉద్యోగికి భయం అవుతుంది. కానీ వాళ్ల భార్యకు ఆ నోటు ఆ ఇద్దరు ముష్టి గుడ్డి వాళ్లకు వేసి వస్తా ఈ నోటు దొంగ నోటని వాళ్లకు తెలువదు అని వాళ్లకు వేస్తుంది. ఆ నోటు వేసిన తర్వాత ఆ ముష్టి వాళ్లు వెళ్లినట్టు వెళ్లే మళ్ళీ వస్తారు మేము గుడ్డి వాళ్ళం కాదు మేము కనులున్న వాళ్ళమే మిమ్మల్ని పోలీసు వాళ్లకు పట్టిస్తాం . ఇంట్లో దొంగ నోట్ల వ్యాపారం జరుగుతుందని భయపెడతారు అలా ఆ ప్రభుత్వ ఉద్యోగి నీకేం కావాలి అని అడగగా కొన్నలపాటు నేను ఇక్కడే ఉంటాం. మేము ముష్టి వాళ్లు అంటే నాకు పిల్లని ఎవరు ఇవ్వడం లేదు అని చెప్పి వాళ్లకు భయపెట్టి ఆ ఇంట్లోనే ఉంటారు. ఆ తరువాత మళ్లీ మామగారు వస్తారు వచ్చాక ఎవర్రా మీరు అని చెప్తాడు ప్రభుత్వ ఉద్యోగి వీళ్ళ మీకు తెలువదా మామగారు అని కవర్ చేస్తా ఉంటారు. వీళ్ళు ఎవరు అనగా వీలు దుబాయ్ లో ఉంటారు ఇండియాకు పెళ్లి కోసం వచ్చారు. మీకు తెలిసిన అమ్మాయి ఉంటే ఎవరైనా చెప్పండి అని ఉద్యోగి మామ గారికి అంటారు. ఆ మామ నాక రెండవ కూతుర్ని చేసుకోమని అంటాడు. అలల మాట్లాడుతున్న క్రమంలో ఆ దొంగ నోటు ఎలా ఉద్యోగి తీసుకుంటాడు అప్పుడే పోలీసు వారు ఎంట్రీ అయ్యి ఇంట్లో దొంగ నోట్ల వ్యాపారం జరుగుతుంది. ఎప్పటినుంచి జరుగుతుంది అనే భయపెట్టి చెప్తా ఉన్నప్పుడు అసలు దొంగ కానిస్టేబుల్ తీసుకొని వచ్చి వీడే దొంగ బయట కొత్త కొత్త 500 నోట్లు ఇచ్చి ఏది పడితే అది కొంటున్నాడు అనగా అప్పుడు అందరికీ అర్థమవుతుంది. అసలు దొంగ బయట తిరుగుతున్నారని అలా ఇంకోసారి జన్మలో లంచం తీసుకోను అని ఆ ఉద్యోగి అనుకుంటాడు. నిజాయితీతో జీవించాలనే సందేశాన్ని అందించడంతో నాటకం సామాజిక పరమైన ప్రాధాన్యతను చాటుకుంది. ఈ ప్రదర్శనకు డా. హెచ్ ఓ డి పద్మప్రియ, డా. శ్రీధర్ బీచరాజు, డా. ఆంథోనీ రాజు, డా. రాయల్ హరిచంద్ర, లలిత కుమారి హాజరై నాటకాన్ని వీక్షించారు. ముఖ్య అతిథులుగా బానోత్ నందు నాయక్, బానోత్ లక్ష్మి పాల్గొన్నారు. ఈ నాటకంలో నటించిన వారు డైరెక్టర్ బి. సాయికిరణ్ కాగా, యాక్టర్స్‌గా కే. శ్రీకాంత్, శివకుమార్, జి. నేహాల్, వెంకటలక్ష్మి, సాయిరాం, ప్రదీప్, నర్సి, అక్షిత్ తమ నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. విద్యార్థులు, అధ్యాపకులు, కళాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై నాటకాన్ని ఆస్వాదించారు. దర్శకుడు బి. సాయికిరణ్, నటీనటులకు ప్రేక్షకులు అభినందనలు తెలియజేశారు.

# తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో విజయం సాధించిన నూతన సభ్యులకు శుభాకాంక్షలు

◆ తెలిపిన హైకోర్టు అడ్వకేట్ ఎమ్మటి సుధీర్ కుమార్, సామ సంజీవరెడ్డి.



హైదరాబాద్,మార్చి 25 (జన సంఘర్షణ):
తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్‌గా మూడవసారి ఎన్నికైన ఆకుల అనంతసేన్ రెడ్డికి అలాగే నూతనంగా ఎన్నుకోబడిన 23 మంది బార్ కౌన్సిల్ మెంబర్స్‌కి హార్దిక శుభాకాంక్షలను హైకోర్టు అడ్వకేట్ ఎమ్మటి సుధీర్ కుమార్, సామ సంజీవరెడ్డి తెలియజేశారు. న్యాయవాదుల సంక్షేమం, న్యాయ వ్యవస్థ బలోపేతం కోసం మీరు సమర్థవంతంగా పనిచేస్తారని, న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని ఆశిస్తున్నాము. మీ పదవీ కాలం విజయవంతం కావాలని కోరుకుంటూ, ఈ ఘన విజయం సాధించిన ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలిపారు.

# బేగంపేట్ ఐఏఎస్ ఆఫీసర్స్ అసోసియేషన్ క్లబ్ జాతీయ స్థాయి ఐపీ యాత్ర కార్యక్రమం

◆ ముఖ్యఅతిథిగా హాజరైన జేఎన్‌టీయూహెచ్ వైస్ ఛాన్సలర్ డా. టి.కిషన్ కుమార్ రెడ్డి.




హైదరాబాద్, మార్చి 25 (జన సంఘర్షణ):
జేఎన్‌టీయూహెచ్ వైస్ ఛాన్సలర్ డా. టి. కిషన్ కుమార్ రెడ్డి, బేగంపేట్‌లోని ఐఏఎస్ ఆఫీసర్స్ అసోసియేషన్ క్లబ్‌లో జరిగిన రెండు రోజుల జాతీయ స్థాయి ఐపీ యాత్ర కార్యక్రమంలో ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ డా.బి.ఎస్. మూర్తి, సీఎస్ఐఆర్-ఐఐసీటీ డైరెక్టర్ డా.శ్రీనివాస రెడ్డి ప్రత్యేక అతిథులుగా విచ్చేశారు. సీనియర్ ఐపీ అటార్నీ, ఆర్.వీ.ఆర్. అసోసియేట్స్, అటార్నీస్ వ్యవస్థాపకులు డా.డి.వెంకట్ రెడ్డి, మెదక్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ జాయింట్ జనరల్ మేనేజర్ పి.వి. సురేష్ బాబు గౌరవ అతిథులుగా హాజరయ్యారు. ఎంఎస్ఎంఈ-డీఎఫ్ఓ హైదరాబాద్ జాయింట్ డైరెక్టర్, స్టేట్ హెడ్ సి.ఎస్.ఎస్. రావు ఈ కార్యక్రమానికి ఆతిథ్యం ఇవ్వగా, అసిస్టెంట్ డైరెక్టర్ (ఐపీఆర్, డిజైన్) జి.ఎస్.బిస్ట్ సమన్వయం వహించారు.ఎంఎస్ఎంఈలు, స్టార్టప్‌లు, వ్యవస్థాపకులు, విద్యావేత్తలలో మేధో సంపత్తి హక్కులపై అవగాహన కల్పించే లక్ష్యంతో, హైదరాబాద్‌లోని ఎంఎస్ఎంఈ-అభివృద్ధి, సాధికార కార్యాలయం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం మార్చి 25, 26 తేదీల మధ్య నిర్వహించబడుతోంది. ఇందులో ఆవిష్కరణల నిర్వహణ, పేటెంట్ దాఖలు, సాంకేతిక పరిజ్ఞాన బదిలీ, బ్రాండింగ్ వ్యూహాలు, మరియు ఐపీ అమలు వంటి అంశాలు ఉంటాయి. మేధో సంపత్తి హక్కులపై అవగాహనను ప్రోత్సహించడానికి విద్యా, పారిశ్రామిక, ప్రభుత్వ రంగాలలోని కీలక భాగస్వాములను ఒకచోట చేర్చే ఈ కార్యక్రమం సమయోచితమైనది,అత్యంత సందర్భోచితమైనది. ఈ సందర్భంగా డా. టి. కిషన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..వేగంగా అభివృద్ధి చెందుతున్న నేటి ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో, ఆవిష్కరణలే వృద్ధికి మూలమని, ఈ ఆవిష్కరణలను పరిరక్షించడానికి, పోషించడానికి, వాణిజ్యీకరించడానికి మేధో సంపత్తి ఒక యంత్రాంగమని అన్నారు. కేవలం ఆవిష్కరణలు చేస్తే సరిపోదని, మన ఆలోచనలు భద్రంగా, విలువైనవిగా ఉండేలా చూసుకోవాలని, వాటిని స్పష్టమైన ఆర్థిక ఆస్తులుగా మార్చాలని ఆయన అన్నారు. భారతదేశంలో, ముఖ్యంగా స్టార్టప్‌లు మరియు ఎంఎస్ఎంఈలలో ఆవిష్కరణలు గణనీయంగా పెరుగుతున్నాయని, అయితే ఐపీ అవగాహన, పరిరక్షణ, వాణిజ్యీకరణ విషయంలో ఇప్పటికీ గణనీయమైన అంతరం ఉందని ఆయన పేర్కొన్నారు. అనేక సంస్థలు నూతన ఆవిష్కరణలు చేస్తున్నప్పటికీ, తమ మేధో సంపత్తిని పరిరక్షించుకోవాల్సిన ప్రాముఖ్యతను పూర్తిగా గ్రహించడం లేదని ఆయన అన్నారు. ఈ అంతరాన్ని పూడ్చడంలో ఐపీ యాత్ర వంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని ఆయన చెప్పారు. విశ్వవిద్యాలయాలు కేవలం విద్యా కేంద్రాలుగా మాత్రమే ఉండకూడదని ఆయన పేర్కొన్నారు. అవి నూతన ఆలోచనలు, ఆవిష్కరణలు మరియు సాంకేతిక పరిజ్ఞాన అభివృద్ధికి ఇంక్యుబేటర్లుగా ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు. పరిశోధన ఫలితాలు పేటెంట్లు, ఉత్పత్తులు, మార్కెట్ చేయదగిన పరిష్కారాలుగా రూపాంతరం చెందడానికి, విద్యాసంస్థలకు, పరిశ్రమకు మధ్య సంబంధాలను బలోపేతం చేయడం అత్యవసరం అని ఆయన అన్నారు. ప్రచురణలకు అతీతంగా ఆలోచించి, తమ ఆవిష్కరణలకు పేటెంట్లు పొందడం, వాటిని వాణిజ్యీకరించడంపై దృష్టి పెట్టేలా విద్యార్థులను, పరిశోధకులను ప్రోత్సహించడం చాలా ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. తమ ఎదుగుదల కోసం ఈ ఆవిష్కరణలను సద్వినియోగం చేసుకోవడానికి ఎంఎస్ఎంఈలు విద్యాసంస్థలు, పరిశోధనా సంస్థలతో చురుకుగా మమేకం కావాలని ఆయన సూచించారు. భారత ప్రభుత్వ వివిధ పథకాలను పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలని, మేధో సంపత్తి హక్కులను తమ వ్యాపార వ్యూహాలలో పొందుపరచాలని ఆయన పాల్గొన్న వారందరినీ కోరారు. విద్యాసంస్థలు, పరిశ్రమలు, ప్రభుత్వం కలిసి పనిచేయగల బలమైన ఆవిష్కరణల వ్యవస్థను నిర్మించాల్సిన ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. టీ-హబ్, రిచ్, ఐకేపీ నాలెడ్జ్ పార్క్, సీఎస్ఐఆర్ ప్రయోగశాలల వంటి వేదికలు, ఉమ్మడి ప్రయత్నాలు ఆవిష్కరణలను, వ్యవస్థాపకతను ఎలా ముందుకు నడిపించగలవో చెప్పడానికి అద్భుతమైన ఉదాహరణలని ఆయన అన్నారు. ప్రతి ఆవిష్కర్త తమ ఆలోచనలను ముందుగానే కాపాడుకోవాలని ఆయన అభ్యర్థించారు. మేధో సంపత్తి అనేది కేవలం ఒక చట్టపరమైన భావన మాత్రమే కాదని, అది ఒక శక్తివంతమైన వ్యాపార సాధనమని ఆయన పేర్కొన్నారు. ఆవిష్కరణను కేవలం ఒక విద్యాపరమైన అభ్యాసంగా కాకుండా, ప్రభావవంతమైన పరిష్కారాలను, సంస్థలను సృష్టించే మార్గంగా చూడాలని ఆయన విద్యార్థులకు, యువ ఆవిష్కర్తలకు సూచించారు.

# రాజన్న టీమ్ ఫిర్యాదుతో హుటాహుటిన సమస్యలకు పరిష్కారం చూపిన డీసీ చాముండేశ్వరి




హైదరాబాద్, మార్చి 25 (జన సంఘర్షణ):
శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎల్లమ్మబండ భారతి విద్యాలయ స్కూల్ ఉన్న కమ్యూనిటీ హాలు దగ్గర కొంతమంది వ్యక్తుల చేతుల్లోకి వెళ్లి వారి సొంత రాజకీయ పార్టీ ఫ్లెక్సీలు వేసుకొని సొంత ప్రయోజనాల కోసం వాడు కుంటున్నారని, యూపీ హెచ్‌సి సెంటర్ వద్ద పేరుకుపోయిన మట్టి వల్ల వచ్చే పేషెంట్లు, స్థానిక ప్రజలకు తీవ్ర ఇబ్బంది అవుతుందని రాజన్న టీమ్ సభ్యుడు బుల్లెట్ రవి ఆల్విన్ కాలనీ సర్కిల్ డిసి ఛాముండేశ్వరికి ఫిర్యాదు చేయగా. డిసి చాముండేశ్వరి వెంటనే చర్యలు చేపట్టి అధికారులను ఆదేశించి కమ్యూనిటీ హాల్ వద్ద ఉన్న ఫ్లెక్సీలు తొలగించడం జరిగింది. కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు పూర్తయిన వెంటనే అందరికీ అందుబాటులో ఉండే విధంగా ఏర్పాట్లు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అలాగే యూపీహెచ్‌సి వద్ద పేరుకుపోయి ఉన్న మట్టిని తొలగించడం జరిగింది. ప్రజావాణిలో కంప్లైంట్ ఇచ్చిన వెంటనే స్పందించి త్వరితగతిన కమ్యూనిటీ హాల్, యూపీహెచ్ సి వద్ద ఉన్న మట్టిని తొలగించినందున స్థానికులు డిసి చాముండేశ్వరి పనితీరుపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. కమ్యూనిటీ హాలు ఎల్లమ్మబండలో గల అన్ని కాలనీలకు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడంతో కాలనీల సభ్యులు డిసిచాముండేశ్వరికి, రాజన్న టీమ్ కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# కార్మికులకు అన్యాయం జరిగితే సహించేది లేదు

◆ బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి




హైదరాబాద్, మార్చి 25 (జన సంఘర్షణ):
శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గోపన్నపల్లి తండా ఇండస్ట్రీ ఏరియా" రెడీమిక్స్ కంపెనీ"లో అజిత్ కుమార్ సింగ్ సెక్యూరిటీ వర్కర్ గా గత కొన్ని సంవత్సరాలుగా పని చేయడం జరుగుతుంది.ఏమి కారణం లేకుండా అజిత్ కుమార్ సింగ్‌ని, డ్యూటీలో నుంచి తీసివేయడం జరిగింది. రెడీమిక్స్ సెక్యూరిటీ వర్కర్ అజిత్ కుమార్ సింగ్ కి సెప్టెంబర్, అక్టోబర్ రెండు నెలల వేతనం మొత్తం 32000/- వేల "పిఐపిఎల్ ప్రైవేట్ లిమిటెడ్" కంపెనీ వాళ్ళు ఇవ్వాల్సి ఉండగా ఆ డబ్బులు ఇవ్వకుండా, ఏదో రకంగా నిర్లక్ష్యం చేస్తూ కాలయాపన చేసుకుంటూ అజిత్ కుమార్ సింగ్‌ని పట్టించుకోకపోవడం జరిగింది... అజిత్ కుమార్ సింగ్ రెడీ మిక్స్ సెక్యూరిటీ వర్కర్‌కి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి కార్మిక మిత్రుల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి అతని గురించి తెలుసుకొని రవి కార్యాలయం వద్దకు వెళ్లి సెక్యూరిటీ అజిత్ కుమార్ సింగ్‌కి జరిగిన అన్యాయం చెప్పుకున్నారు. ఆ తర్వాత వెంటనే స్పందించిన రవి హుటాహుటిన, "శేర్లింగంపల్లి గోపన్నపల్లి తాండ రెడీమిక్స్ కంపెనీ దగ్గరికి వెళ్లి సెక్యూరిటీ వర్కర్‌కు రావలసిన వేతనం గురించి పలుమార్లు చర్చించి, అజిత్ కుమార్ సింగ్ కి మొత్తం సెప్టెంబర్, అక్టోబర్ రెండు నెలల వేతనం మొత్తం 32000 వేల రూపాయలు ఇప్పించడం జరిగింది. అజిత్ కుమార్ సింగ్ సెక్యూరిటీ వర్కర్ మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన బిఆర్‌టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవికి మా తరపున, మా కుటుంబ సభ్యుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన బీఆర్ఎస్ నేతలు

**-సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత...**

**-సేవా కార్యక్రమాలకు ముందడుగు**



ఉప్పల్ జనసంగర్షణ

ఉప్పల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజాసేవా కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పంగ మహేందర్ రెడ్డి, కాలే నర్సింగ్, రాణి తదితరులు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిను బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గ అభివృద్ధి, ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాల అమలు, పరిష్కారం కోరుతున్న సమస్యలపై ఎమ్మెల్యేతో సమగ్రంగా చర్చించారు.అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన సహాయాన్ని గూడు కుమార్,గూడు హరీష్ కు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. అవసర సమయంలో ప్రభుత్వం అందించే సాయం ప్రజలకు ఎంతో దోహదపడుతోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ సాయం చేరేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు,ప్రజల సమస్యలపై ప్రభుత్వం స్పందిస్తోందని, సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అనేక మంది ఆర్థికంగా ఆదుకోవబడుతున్నారని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రజలకు విస్తృతంగా తెలియజేస్తామని తెలిపారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పంగ మహేందర్ రెడ్డి,కాలే నర్సింగ్, రాణి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర నాయకులు భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



కూకట్పల్లి జనసంగర్షణ, :

వివేకానంద నగర్ డివిజన్ పరిధిలో బుధవారం సీనియర్ సిటిజన్ పార్క్ వద్ద భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్యం శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో వైద్య శిబిరానికి 200 మంది పైగా ఉచిత బిపి,షుగర్, ఈసీజీ, డెంటల్,డాక్టర్ పర్యవేక్షణ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డేవిడ్ సీనియర్ మార్కెట్ ఎగ్జిక్యూటివ్, ప్రశాంత్ కుమార్ మెడికవర్, రమేష్, రాజు యాదవ్, త్రినాథ్ కుమార్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఏఐబిఎస్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన భూక్య సుమన్




బోడుప్పల్ జనసంగర్షణ :

హైదరాబాద్ రవీంద్ర భారతిలో జరిగిన ఏఐబిఎస్ఎస్ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర నూతన కార్యవర్గ సభ్యులను నియమించారు, ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులు జాతీయ సలహాదారు అమర్ సింగ్ తిలావత్, మాజీ ఎంపీ రవీందర్ నాయక్, విశిష్ట అతిథులు మాజీ అధ్యక్షులు రాంచందర్ నాయక్,జాతీయ కార్యవర్గ సభ్యుల సమక్షంలో రాష్ట్ర అధ్యక్షులు మోహన్ సింగ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మాజీ కార్పొరేటర్ భూక్య సుమన్ ని నియమించారు. ఈ సందర్భంగా సుమన్ జాతీయ,రాష్ట్ర అధ్యక్షులు,కార్యవర్గ సభ్యులు, సీనియర్ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు,ఈకార్యక్రమంలో దీప్లాల్ చౌహన్, బాలాజీ నాయక్,బస్కీ నాయక్,విష్ణు నాయక్,రవీందర్ నాయక్,సూర్యనారాయణ, రాష్ట్ర,జిల్లాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బంగ్లా మీర్జాపూర్లో జయమ్మ మాతాజీ పూజలు

**-ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా కార్యక్రమం**

**-సమాజ సేవకు మాతాజీ పిలుపు**



జహీరాబాద్ జనసంగర్షణ :

జహీరాబాద్ మండలం బంగ్లా మీర్జాపూర్ గ్రామంలో జయమ్మమాతాజీ ఆధ్వర్యంలో బుధ వారం పూజాకార్యక్రమం ఘనంగానిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామానికి చెందిన నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై మాతాజీకి పూలమా లలు వేసి సన్మానించారు.ఈ సందర్భంగా మాతాజీమాట్లాడుతూ... భక్తి,నమ్మకం, సేవాభా వంమనిషిజీవితాన్ని ఉన్నతస్థాయికితీసుకెళ్తాయని తెలిపారు.

# సుస్థిర సాంకేతిక అభివృద్ధికి నాంది...

**-లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కాలేజ్లో రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు ఘనంగా ప్రారంభం**





ఉప్పల్ జనసంగర్షణ :

లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కాలేజ్ లైఫ్ సైన్సెస్ విభాగం ఆధ్వర్యంలో "సైనర్జీ ఇన్ సైన్స్ - ఇంటిగ్రేటింగ్ డైవర్స్ డిసిప్లిన్స్ ఫర్ సస్టైనబుల్ టెక్నాలజికల్ ఎవల్యూషన్" అనే అంశంపై రెండు రోజులపాటు నిర్వహిస్తున్న అంతర్జాతీయ సదస్సు సోమవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ సదస్సు ఐఎస్టిఐ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ (మలేషియా), ప్రోగ్రెసివ్ బయోచార్ సొసైటీ, హైదరాబాద్ సహకారంతో నిర్వహించడం విశేషం.సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ లింగ్ షింగ్ వాంగ్ శాస్త్ర విభాగాల ఐక్యతతోనే భవిష్యత్ సాంకేతిక పరిజ్ఞానం సుస్థిర మార్గంలో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డాక్టర్ సాయి భాస్కర్ రెడ్డి (అధ్యక్షులు, ప్రోగ్రెసివ్ బయోచార్ సొసైటీ) శాస్త్ర పరిశోధనల్లో వినూత్న ఆలోచనల ప్రాముఖ్యతను వివరించారు. కళాశాల డైరెక్టర్ రెవరెండ్ బ్రదర్ జాన్ కలార్కల్ అతిథులను సాదరంగా ఆహ్వానించగా, కళాశాల కరస్పాండెంట్ రెవరెండ్ బ్రదర్ అరుణ్ ప్రకాశ్ సదస్సు లక్ష్యాలను, పరిశోధకులకు లభించే అవకాశాలను వివరించారు. కార్యక్రమం ముగింపులో శ్రీమతి జయంతి రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.భారతదేశంలోని పలు రాష్ట్రాల నుంచి వచ్చిన పరిశోధకులు వివిధ శాస్త్ర శాఖలకు సంబంధించిన తమ పరిశోధన సారాంశాలను సమర్పించారు. శాస్త్రవిభాగాల సమన్వయంతో సుస్థిర సాంకేతిక అభివృద్ధి దిశగా ముందడుగు వేయడానికి ఈ వేదిక ఉపయోగ పడుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు.

# జహీరాబాద్లో పెట్రోల్ బంకుల వద్ద భారీ రద్దీ

**వదంతులతో ప్రజల్లో ఆందోళన**

**భారత్ పెట్రోల్ బంక్ వద్ద స్వల్ప ఉద్రిక్తత**

**వాహనాలు ఢీకొనడంతో డ్రైవర్ల మధ్య వాగ్వాదం**





జహీరాబాద్ జనసంగర్షణ

జహీరాబాద్ పట్టణంలోని పలు పెట్రోల్ బంక్ లో బుధవారం భారీరద్దీనెలకొంది. ఇంధనకొరతపై వ్యాప్తిచెందినవదంతులప్రభావంతోవాహనదారులు పెద్ద సంఖ్యలో బంకులకుతర లివచ్చారు. దీంతోబంకుల వద్దకిలోమీటర్ల మేర క్యూలైన్లు ఏర్పడిట్రాఫిక్ సమస్యలు తీవ్రరూపందాల్చాయి. ప్రధాన రహదారులపై వాహనాలు నిలిచిపోవడంతో రాకపోకలు దాదాపు స్తంభించిపోయాయి.ఈ పరిస్థితిపై స్పందించిన పౌర సరఫరాల శాఖ అధికారులు రాష్ట్రంలోపె ట్రోల్,డీజిల్, వంటగ్యాస్కు ఎలాంటి కొరత లేదని స్పష్టం చేశారు. రిఫైనరీల నుంచి సరఫరాయ థావిధిగా కొనసాగుతోందనితెలిపారు.ఇదేవిషయాన్నిపెట్రోలియండీలర్స్ అసోసియేషన్ కూడావెల్లడిస్తూ, ఇంధనం సమృద్ధిగా అందుబాటులో ఉందని, వదంతుల నునమ్మి అనవసరంగా బంకులకు వెళ్లవద్దని ప్రజలకు సూచిం చింది. ఇదిలాఉండగాజహీరాబాద్లోని భారత్ పెట్రోల్ బంక్ వద్దబుధవారంస్వల్పఉద్రిక్తత చోటుచేసుకుంది.ఇంధనంకోసంక్యూలో నిలిచినవా హనాలు ఒకదానితో ఒకటి ఢీకొనడంతో ఈ ఘటన జరిగింది. దీంతో డ్రైవర్ల మధ్య వాగ్వాదంనెలకొనగా, స్థానికులు జోక్యం చేసుకుని సర్దిచెప్పడం తోపరిస్థితి అదుపులోకి వచ్చింది. ఇంధన కొరతపై వదంతులే ఈ గందరగోళానికి కారణమని స్థానికులు పేర్కొన్నారు.

## పేకాట స్థావరంపై దాడి.. ఐదుగురు అరెస్ట్




జహీరాబాద్ జనసంగర్షణ :

న్యాల్కల్ మండల పరిధిలోని ఖాళీ స్థలంలో పేకాట ఆడుతున్న ఐదుగురిని హద్నూర్ పోలీసులు పట్టుకున్నట్లు ఎస్ఐ సుజిత్ తెలిపారు. వారి నుంచి రూ. 2,600 నగదు, 5 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎక్కడైనా ఇలాంటివి జరిగితే ప్రజలు వెంటనే సమాచారం అందించాలని కోరారు.

# ఘనంగా రాఘవేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**-230కి పైగా గ్రామాల్లో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘన వేడుకలు**







కల్వకుర్తి జనసంగర్షణ :

కల్వకుర్తి నియోజకవర్గంలో ప్రజాభిమానానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన ఘటన సోమవారం చోటు చేసుకుంది. ఐక్యత ఫౌండేషన్ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని నియోజకవర్గంలోని సుమారు 230కి పైగా గ్రామాల్లో ప్రజలు స్వచ్ఛందంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు.తాను ఈ కార్యక్రమాల్లో ప్రత్యక్షంగా పాల్గొనకపోయినా, ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలు, ప్రజల పట్ల చూపుతున్న మానవతా దృక్పథం కారణంగా సంపూర్ణ నియోజకవర్గ ప్రజలు స్వయంగా ముందుకు వచ్చి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొనడం ప్రత్యేకతగా నిలిచింది.ఐక్యత ఫౌండేషన్ సేవలపై ప్రజల విశ్వాసం విద్య, వైద్యం, ఉపాధి, సేవా కార్యక్రమాల్లో ఐక్యత ఫౌండేషన్ అందిస్తున్న తోడ్పాటు ప్రజల జీవితాల్లో సానుకూల మార్పుకు దోహదపడుతోందని గ్రామస్థులు, నాయకులు పేర్కొన్నారు. రాబోయే రోజులలో రాఘవేందర్ రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గ అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రతి మండలం నుంచి అఖండమైన స్పందన ఆమనగల్ మండలం నుండి పట్టణ నాయకులు మామయ్య, అప్పం శ్రీను, శివలింగం, కలే మల్లయ్య, సర్పంచులు మండ్లి రాములు, ఉపసర్పంచ్ బుచ్చిరెడ్డి,వెల్దండ మండలం నుండి సర్పంచ్ రమేష్ నాయక్, అరుణ్, రవీందర్, మహిపాల్, మాజీ ఎంపీటీసీ కొండల్,కల్వకుర్తి మండలం నుండి యాదయ్య, శ్రీశైలం యాదవ్, వినోద్ రెడ్డి, విజేందర్ రెడ్డి,కడ్తల్ మండలం నుండి సర్పంచులు శిల్ప శ్రీకాంత్, చిట్టి రమేష్, యువ నాయకులు బోసు రవి,తలకొండపల్లి మండలం నుండి సర్పంచులు దాస్ నాయక్, కళ్యాణ్, మాజీ సర్పంచ్ నరేందర్ గౌడ్,మాడుగుల మండలం నుండి సర్పంచ్ రజిత దేవయ్య గౌడ్, శరత్ రెడ్డి, మాజీ ఎంపీపీ జంగయ్య తదితరులు పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు.ప్రజలు స్వయంగా నిర్వహించిన అపూర్వ వేడుకలు ప్రతి గ్రామంలో కేక్ కట్టించడం, సేవా కార్యక్రమాలు, పేదలకు సహాయ పదార్థాల పంపిణీ, విద్యార్థులకు పుస్తకాలు, నిత్యావసర వస్తువుల పంపిణీ వంటి పలు కార్యక్రమాలు నిర్వహిస్తూ రాఘవేందర్ రెడ్డి జన్మదినం ప్రజా మహోత్సవంలా మారింది. నియోజకవర్గంలో ప్రేమ, విశ్వాసం, సేవా భావం కలిసి ఏర్పడిన ఈ ఏకతా వాతావరణం రాఘవేందర్ రెడ్డి ప్రజల్లో సంపాదించిన ప్రత్యేక స్థానాన్ని మరొకసారి రుజువుచేసింది.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక
బుధవారం
25 మార్చి 2026

# గంగమ్మ తల్లికి బోనాల సమర్పణ

**గంగమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన జువ్వాడి కృష్ణారావు**

**కోరుట జనసంఘర్షణ:**





కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామం లో బుధవారం గంగపుత్ర సంఘం ఆధ్వ ర్యంలో గంగమ్మ తల్లికి బోనాల సమర్పణ కార్యక్రమం చేపట్టారు. ఇట్టి కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణా రావు పాల్గొని బోనం ఎత్తుకొని అమ్మ వారికి బోనాన్ని సమర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ... ఆ గంగమ్మ తల్లి కృపా కటాక్షాలతో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి పైడిమడుగు గ్రామ శాఖ అధ్యక్షులు మద్రిపల్లి జనార్ధన్ నేమిళ్ల రామ్మోహన్ పల్లికొండ లక్ష్మీనారాయణ తోకల అక్షేయ్ మేకల శ్రీనివాస్ అల్లెప గంగాధర్ బోధనపు కిరణ్ దొమ్మాటి తిరుపతి గౌడ్ ఐలేని జగదీశ్వర్ సోహెల్ గంగపుత్రులు గ్రామ నాయకులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# ఇంధన కొరత వదంతులు నమ్మొద్దు: ఎస్ఐ సుజిత్

**జహీరాబాద్ జనసంఘర్షణ :**

జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరత ఉందం టూ సోషల్ మీడియాలో వస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని హద్నూర్ ఎస్ఐ సుజిత్ స్పష్టం చేశారు. బంకుల వద్ద అనవ సరంగా గుంపులు కూడి ఆందోళన చెంద వద్దని, ఇంధనాన్ని అక్రమంగా నిల్వ చేయ వద్దని సూచించారు. వదంతులు సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు తమ అవసరానికి మాత్రమే ఇంధనం కొనుగోలు చేసి సహకరించాలని కోరారు.

## ఇంధనం కొరత వదంతులు ప్రచారం చేస్తే కఠిన చర్యలు

**-దోమ సుజిత్ హద్నూర్ ఎస్సై**

**ప్రజా వారధి /జహీరాబాద్ :**

పెట్రోల్,డీజిల్ కొరత వదంతుల్లో వాస్తవం లేదని, ఇంధన సరఫరాపై వదంతులు ప్రచారం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హద్నూర్ ఎస్సై దోమ సుజిత్ ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు జిల్లాలో ఇంధన (పెట్రోల్, డీజిల్) కొరత ఉందంటూ సాగుతున్న ప్రచారంలో ఏమాత్రం నిజం లేదని, ప్రజలెవరూ ఆందోళన చెందవద్దని, సోషల్ మీడియాలో వస్తున్న తప్పుడు వార్తలను నమ్మి ప్రజలు ఒక్కసారిగా పెట్రోల్ బంకుల వద్దకు చేరుకుని బారులు తీరవద్దని సూచించారు. ఇలాంటి చర్యల వల్ల అనవసరమైన ట్రాఫిక్ సమస్యలు తలెత్తడమే కాకుండా, శాంతిభద్రతలకు విఘాతం కలిగే అవకాశం ఉందని ఎస్సై పేర్కొన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అరూరి,మాజీ డీసీసీబీ డైరెక్టర్ గుండ్రెడ్డి



**చిల్పూర్ జనసంఘర్షణ :**

వంగాలపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువ నాయకుడు కొంగ రాజు తండ్రి కొంగ గణేష్ ఇటీవల మృతి చెందిన నేపథ్యంలో ఆ కుటుం బాన్ని వర్ధన్నపేట మాజీ శాసనస భ్యుడు ఆరూరి రమేష్, మాజీ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు డైరెక్టర్ గుండ్రెడ్డి రాజేశ్వర్ రెడ్డి బుధవారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి ధైర్యం చెప్పిన వారు కుటుంబానికి రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు. భవిష్యత్తులో కూడా కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం కొంగ గణేష్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా యువ నాయకుడు కేసిరెడ్డి రాకేష్ రెడ్డి, నియోజకవర్గ యువ విభాగం ప్రధాన కార్యదర్శి అనంతపురం కమలేష్, మాజీ సర్పంచులు మునిగాల యాకుబ్, కలకోటి అనిల్, వార్డ్ సభ్యులు మట్టపల్లి వెంకటేశ్వర్లు, పాశం సంజీవ, కలకోల్ యాదగిరి, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం.

**ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు**

**కోరుట్ల జనసంఘర్షణ :**





కోరుట్ల మండలం యూసుఫ్ నగర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ద్వారా మంజూరైన చొప్పరి లక్ష్మి జయ కృష్ణ ఇందిరమ్మ ఇంటి గృహ నిర్మాణం పూర్తయిన సందర్భంగా బుధవారం ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం నిర్వహించారు. ఇట్టి గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు విచ్చేసి నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం చేపట్టిన చొప్పరి లక్ష్మీ జయకృష్ణ లకు నూతన వస్త్రాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల అభివృద్ధి సంక్షేమం కోసం అనునిత్యం కృషి చేసే పార్టీ అని అన్నారు. అందులో భాగంగానే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరిని గుర్తించి ఇందిరమ్మ ఇంటి ప్రొసీడింగ్ పత్రాలను అందజేయడం జరిగిందని ప్రొసిడింగ్ పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా ఇందిరమ్మ ఇంటి గృహ నిర్మాణాలు చేపట్టుకొని సొంత ఇంటి కలను సాకారం చేసుకోవాలని సూచించారు. ఇంకా ఎవరైనా అర్హులు రానివారు ఉంటే వారికి కూడా త్వరలోనే ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను అందజేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని అందులో భాగంగానే అర్హులైన ప్రతి ఒక్కరిని గుర్తించి నూతన రేషన్ కార్డులు మంజూరు చేయడమే కాకుండా రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యాన్ని దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ స్థానిక నాయకులు ముక్కెర లింబాద్రి గుగ్గిల సురేష్ గౌడ్ గోపు సురేష్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కుటుంబ సభ్యులు చొప్పరి లక్ష్మి జయ కృష్ణ తదితరులు పాల్గొన్నారు...

# జహీరాబాద్లో ఏఐటీయూసీకి కార్మికుల చేరిక

**జహీరాబాద్ జనసంఘర్షణ**




జహీరాబాద్ మునిసిపల్ పారిశుద్ధ కాంటాక్ట్ కార్మికులు బుధవారం రోజు ఏఐటీయూసీ కార్యాలయంలో ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి కే నర్సింలు ఆధ్వర్యంలో పలువురు కార్మికులు సిఐటియు యూనియన్ లో నుండి ఏఐటీయూసీ యూనియన్ లోకి చేరడం జరిగింది. అనంతరం ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి కే నర్సింలు కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ.... ఏఐటీయూసీ ఎర్రజెండా ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన నిలిచి వారి సమస్యలపై అనునిత్యం పోరాడుతుందని కార్మికుల శ్రేయస్సు కొరకు పాటుపడే ఏఐటీయూసీ యూనియన్ ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన నిలుస్తుందని ఆయన అన్నారు సిఐటియు యూనియన్ లో నుండి ఏఐటిసి యూనియన్ లో కార్మికులు చేరడం చాలా సంతోషమని ఆయన అన్నారు. కార్మికుల పట్ల అనునిత్యం ఏఐటీయూసీ పనిచేస్తుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై అనునిత్యం పోరాడుతామని కార్మికులు ప్రాణాలు లెక్కచేయకుండా సాధించుకొని తెచ్చుకున్న కార్మిక చట్టాలను దేశంలో ఎన్డీఏ ప్రభుత్వం వాటిని నాలుగు కోడులుగా విభజించి కార్మిక వర్గాన్ని అణిచివేస్తుందని ఆయన అన్నారు. జహీరాబాద్ మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ మరియు వాటర్ సప్లై కార్మికులగ విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ కార్మికుల పిఎఫ్ మరియు ఈఎస్ఐ లకు సంబంధించినా వాటిపై పోరాడు తామని ఆయన అన్నారు అధికారుల నిర్లక్ష్యం వలన కార్మికులకు సంబంధించిన పిఎఫ్ మరియు ఈఎస్ఐ సంస్థలకు చెల్లించవలసిన అమౌంట్ను 15 నెలలుగా చెల్లించకపోవడం దురా దృష్టమని కార్మికుల అధికారులు వారి ఉసురు పోసుకుంటున్నారని ఆయన అన్నారు. కొందరు కార్మికులు 2002 సంవత్సరం నుంచి విధులు నిర్వహిస్తున్న వారి యొక్క పీఎఫ్ డబ్బులు కట్టలేదు అధికారులు అందులో కొందరి కార్మికులకు సంబంధించి రెండు సంవత్సరాల పిఎఫ్ డబ్బులు మాత్రమే జమ చేయడం జరిగింది. మరికొందరు కార్మికులు మరణించిన వారి యొక్క పిఎఫ్ డబ్బులు సరైన సమయంలో సంస్థలకు చెల్లించకపోవడంతో మరణించిన వారి యొక్క కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు పిఎఫ్ కొరకై మున్సిపల్ కార్యాలయం చుట్టూ తిరిగిన ఎవరూ వారిని పట్టించుకోకపోవడం దారుణమని ఆయన అన్నారు. అసలు సరైన పద్ధతిలో మునిసిపల్ కార్యాలయంలో కార్మికుల విషయమై అధికారులు నిర్లక్ష్యంగ వ్యవహరించడం వలన కార్మికుల పిఎఫ్ ఈఎస్ఐ కట్టనందువలన పీఎఫ్ కార్యాలయం నుండి అధికారులు జహీరాబాద్ మునిసిపల్ కార్యాలయానికి 12 లక్షల రూపాయలని పెనాల్టీ గా వేయడం జరిగింది. వాటిని కూడా ఇంత వరకు జహీరాబాద్ మునిసిపల్ అధికారులు చెల్లించలేదు అందుకొరకై వారం రోజుల్లో కార్మికులకు సంబంధించిన పిఎఫ్ మరియు ఈఎస్ఐ వాటి యొక్క సంస్థలకు 15 నెలలకు సంబంధించి నా డబ్బులు చెల్లించాలని లేనిపక్షంలో ఇట్టి విషయాన్ని జిల్లా కలెక్టర్ గారికి మరియు కార్మిక శాఖ అధికారులకు విన్నవిస్తామని ఆయన అన్నారు. అదేవిధంగా పర్మనెంట్ కార్మికులకు అన వైతిగా వస్తున్న యూనిఫామ్ యొక్క కుట్టుకూలీ మరియు చెప్పులకు సంబంధించిన డబ్బులు మూడు సంవత్సరాలు గా ఇవ్వడం లేదని పలుసార్లు అధికారులను అడిగిన సమాధానం లేదని ఆయన అన్నారు. కార్యాలయంలో అటెండెన్స్ కొరకై బయోమెట్రిక్ మిషన్లు అమర్చారు కానీ వాటిని వినియోగించుకోవడం లేదు చాలావరకు చెత్త ట్రాక్టర్ లు మరియు చెత్త ఆటోలు మూలకు పడ్డ వాటిని పట్టించుకునే నాధుడే లేదు అదేవిధంగా ఆటోలకు ట్రాక్టర్లకు వాడుతున్న పెట్రోల్ డీజిల్ పై అధికారులు ఎంక్వైరీలు చేయాలని కార్మికులకు సంబంధించిన అటెండెన్స్, పిఎఫ్ ఈఎస్ఐ లపై లేబర్ కమిషనర్ తో విచారణ జరిపించాలని కార్మికులకు సంబంధించిన పిఎఫ్ ఈఎస్ఐ డబ్బులు వాటి యొక్క సంస్థలకు చెల్లించాలని లేనిపక్షంలో ఇట్టి విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని ఆయన ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. యూనియన్ లో చేరిన వారు. శేఖర్. సురేష్. పి రాజు. అజయ్ రవి. ప్రకాష్. పి సురేష్. పి రాజు. రాకేష్. శ్రీను. మాణిక్. మహేష్. స్వరాజ్. లాలప్ప. తదితరులు యూనియన్ లో చేరడం జరిగింది.

# హబ్సిగూడలో నూతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

**ఉప్పల్ జనసంఘర్షణ :**

ఉప్పల్ నియోజకవర్గం హబ్సిగూడ డివిజన్లో నూతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి గారు హాజరై కార్యాలయాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని, ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ కాంగ్రెస్ పార్టీని ప్రజల్లో మరింత బలంగా తీసుకెళ్లాలని అన్నారు.పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి రాబోయే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వీధి వ్యాపారులకు అండగా నిలిచిన పరమేశ్వర్రెడ్డి..!

**ఉప్పల్ జనసంఘర్షణ :**

ఉప్పల్ ప్రాంతంలో వీధి వ్యాపారులకు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మందుముల పరమేశ్వర్రెడ్డి అండగా నిలిచారు. వీధి వ్యాపారులు రోడ్డున పడకుండా ట్రాఫిక్ పోలీసులతో సమన్వయం చేసి యథావిధిగా వ్యాపారం చేసుకునేలా అవకాశం కల్పించారు.ఉప్పల్లో వరంగల్ జాతీయ రహదారిపై ఎలివేటెడ్ కారిడార్ పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ఉప్పల్ రింగురోడ్డులో ఉన్న వరంగల్ బస్టాప్ను ఉప్పల్ నల్లచెరువు ప్రాంతానికి తరలించనున్నారు. దీంతో నల్ల చెరువు ప్రాంతంలో ఉన్న వీధి వ్యాపారులను అక్కడి నుంచి వేరే ప్రాంతానికి వెళ్లాలని ఇటీవల ట్రాఫిక్ పోలీసులు ఆదేశించారు.వీధి వ్యాపారులు ఇదే విషయాన్ని పరమేశ్వర్రెడ్డి దృష్టికి తెచ్చారు. ఏళ్ల తరబడి ఇక్కడనే చిరు వ్యాపారాలు చేస్తూ జీవ నం సాగిస్తున్నట్టుగా వాపోయారు.




Printed, published and owned by Rachamallu Madhavi Printed at Kranthi Printing Press, 42/603/1/1-a, Mj Colony, Street no 5, Mjcolony, Moulali Secundrabad, and Published from h.no: 10-10-117/150, Nayi brahmana colony. Neerugonda Hanuman road, Nagaram Nizamabad (m&d) 503001, Telangana, Editor : Rachamallu Madhavi. RNI Reg No :tel/2024/89323, Cell 6305026524, Email:janasangarshana@gmail.co